

# సూర్య
నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



### మిలాన్ - 2024 వేడుకలకు
## పటిష్ట ఏర్పాట్లు చేయాలి

ఫిబ్రవరి 19 నుంచి 27 వరకు రెండు ఫేజ్‌లుగా మిలాన్ - 2024 కార్యక్రమాలు
నేవీ అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున
హాజరుకానున్న ఉప రాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి




**విశాఖపట్టణం, జనవరి 17, మేజర్‌న్యూస్:** నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుంచి 27వ తేదీ వరకు రెండు ఫేజ్ లుగా జరగనున్న మిలాన్ - 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని, సంబంధిత ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున సూచించారు. స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో నేవీ, ఎయిర్ పోర్టు, పోర్ట్ అథారిటీ, కస్టమ్స్, రెవెన్యూ, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాలు చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశకాలు జారీ చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో భాగంగా మిలాన్ - 2024 ఇన్‌ఛార్జి, నేవల్ కమోడో సిరజ్ అజాద్ 12వ ఎడిషన్ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 19 నుంచి 23వ తేదీ వరకు హార్బర్ ఫేజ్, 24 నుంచి 27వ తేదీ వరకు సీ ఫేజ్ మిలాన్ -2024 కార్యక్రమాలు జరుగుతాయని, దీనికి దేశ విదేశాల నుంచి అతిథులు విచ్చేస్తున్నారని వివరించారు. ఉప రాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. 50 విదేశీ నౌకలు, 40 వరకు యుద్ధ నౌకలు, సబ్ మెరైన్లు మిలాన్ వేడుకల్లో భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 18, 19వ తేదీల్లో దేశ, విదేశాల నుంచి వచ్చే నౌకలు విశాఖపట్టణం పోర్టు, నేవల్ డాక్ యార్డుకు చేరుకుంటాయని చెప్పారు. 19వ తేదీన విదేశీ ప్రముఖులు నగరానికి విచ్చేస్తారని పేర్కొన్నారు. 21వ తేదీ మిగతా 2లో

### టెస్టు మ్యాచ్ కోసం
## జోరుగా ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు

-26 నుంచీ ఆఫ్‌లైన్‌లో టికెట్ల విక్రయం - అందరికీ అందుబాటులో అన్ని రకాల టికెట్లు

: ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి




**విశాఖపట్నం, జనవరి 17, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నం వేదికగా ఫిబ్రవరి 2 నుంచి 6వ తేదీ వరకు జరగనున్న భారత్ - ఇంగ్లండ్ జట్ల మధ్య 2వ అంతర్జాతీయ టెస్టు మ్యాచ్ కోసం అన్ని రకాల టిక్కెట్లు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఉంచినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్‌రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ టికెట్లు ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభించినట్లు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

**ఆన్‌లైన్‌లో రెండు రోజుల్లో 3 వేల టికెట్ల విక్రయం..**

పేటీఎం యాప్ లేదా ఇన్ సైడర్.ఇన్ అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా రెండు రోజుల్లోనే (15, 16 తేదీల్లో) 3 వేల టికెట్లు విక్రయించాము. ఆన్‌లైన్‌లో ఒక రోజు మ్యాచ్ కోసం రూ. 100, రూ. 200, రూ. 300, రూ. 500 విలువ చేసే టిక్కెట్లు, అదేవిధంగా సీజన్ మొత్తానికి (5 రోజులకు కలిపి) రూ. 400, రూ. 800, రూ.1,000 విలువ చేసే టికెట్లు అందుబాటులో ఉన్నాయి. రూ. 1,500 టికెట్లు ఆన్‌లైన్‌లో అయిపోయినప్పటికీ ఆఫ్‌లైన్ ద్వారా విక్రయించే కౌంటర్లలో కొనుగోలు చేయొచ్చని తెలిపారు.

ఆప్షన్ ఎంచుకోవాలి..

ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసేవారు ఇన్‌సైడర్. ఇన్ అనే వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే అందులో సీజన్ పాస్, 'డే' (రోజు వారీ) టికెట్లకు సంబంధించి రెండు ఆప్షన్లు కన్పిస్తాయి. సీజన్ టికెట్లు కావాలనుకునేవారు సీజన్ పాస్ ఆప్షన్, రోజు వారీ టికెట్ల కోసం 'డే' ఆప్షన్‌ను ఎంచుకోవాలని సూచించారు.

**26వ తేదీ నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు..**

టెస్టు మ్యాచ్ కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల 15వ తేదీ నుంచి టికెట్లు విక్రయాలు ప్రారంభించామని, ఆఫ్‌లైన్ ద్వారా మిగతా 2లో

### జనసేన పార్టీలో చేరనున్న
## మాజీ మంత్రి కొణతాల



**అనకాపల్లి,జనవరి 17, మేజర్ న్యూస్ :**రాష్ట్ర రాజకీయాల్లో అత్యుత్తమ నేతగా నిలిచిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జనసేన పార్టీలో చేరడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు బుధవారం హైదరాబాదులో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో మాజీమంత్రి కొణతాల రామకృష్ణ భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు ఉత్తరాంధ్రలో రాజకీయ పరిస్థితులపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ చర్చలు జరిపారు .ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ జనసేన పార్టీలో చేరితున్నట్లు ప్రకటన చేశారు .మంచి రోజులు చూసుకుని జనసేన పార్టీలో తాను చేరుతున్నానని స్నేహితులతో చెప్పారు.జనసేన పార్టీ తరపున వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేసే ఆలోచనలో కొణ తాల ఉన్నారు. ఉత్తరాంధ్రలో సీనియర్ నాయకుడిగా పేరుందిన కొణతాల రామకృష్ణ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. గతంలో 1989 నుండి 1996 వరకు అనకాపల్లి పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. 2004నుండి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుల కన్వీనర్ గా పనిచేశారు .2004 నుండి 2009 వరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో వాణిజ్య పన్నులు,ఎక్సైజ్ శాఖలకు మంత్రిగా పనిచేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైఎస్ఆర్సిపిలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్గా పనిచేశారు .2014 ఎన్నికల అనంతరం వైఎస్ఆర్ సీపీకి రాజీనామా చేసి తదుపరి ఉత్తరాంధ్ర సమస్యలపై పోరాడుతూ ఉత్తరాంధ్ర చర్చావేదిక తరపున ఆ ప్రాంతం సమస్యలపై సదస్సులు సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తుడిలు తీసుకువచ్చేవారు .ప్రధానంగా విశాఖపట్నం రైల్వే మిగతా 2లో

## అమరావతిలో 19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

### విజయవంతం చేయాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ పిలుపు

**విశాఖపట్నం, జనవరి 17, మేజర్‌న్యూస్ :** విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటుచేసిన విశ్వజ్ఞాని, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మీడియా ద్వారా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని, విజయవంతం చేసేందుకు చాలా శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే క్రమంలో రాష్ట్ర పర్యటన చేస్తూ జిల్లాకు రావడం జరిగిందన్నారు. విజయవాడలోడా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమ నిర్వహణపై సర్క్యూట్ హౌస్ లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బుధవారం ఉదయం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదానంలోని 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.400 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. ఇందులో ధ్యాన మందిరం, 10 వేల పుస్తకాలతో గ్రంథాలయం, పచ్చదనం, ఫౌంటైన్స్ తదితర వసతులతో చారిత్రాత్మక కట్టడంగా రూపొందించడం జరిగిందన్నారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వం, సమన్యాయాన్ని కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అద్భుతమైన భారత రాజ్యాంగాన్ని రచించి మనకందించి, భిన్నత్వంలో ఏకత్వం మిగతా 2లో



## ఈనెల 25 నాటికి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### ఇన్‌చార్జి కలెక్టర్ ఎం నవీన్



**శ్రీకాకుళం, జనవరి 17, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలకు గాను జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు, సదుపాయాల కల్పనలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించరాదని, ఈనెల 25వ తేదీ నాటికి పెండింగ్లో ఉన్న పనులను నూటికి నూరు శాతం పూర్తి చేయాలని ఇన్చార్జి కలెక్టర్ ఎం నవీన్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో పూర్తి చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జిల్లా అధికారులతో జరిపిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2357 పోలింగ్ కేంద్రాలకు గాను 711 కేంద్రాలలో ఇంకా సంతృప్తకర స్థాయిలో ఏర్పాట్లు లేవని గుర్తించామని పేర్కొన్నారు. ఆయా కేంద్రాలలో ఫర్నిచర్, మంచినీరు, మరుగుదొడ్లు, వికలాంగులకు వీలుగా రాంపులు ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా తదితర అంశాలలో లోటుపాట్లను సరిదిద్దాల్సి ఉందన్నారు. ఈనెల 25వ తేదీలోగా వాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా కేంద్రాల వారిగా చేయాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు ఎలాంటి కష్టం లేకుండా ఓటు వేసేందుకు కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేకంగా మాట్లాడారు. ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను సక్రమంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల నిర్వహణను అధికారులు క్రమ శిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులకు విధులను కేటాయించడం జరుగుతుందని, ఈ విధులను నిబంధనల ప్రకారం చేపట్టవలసివుంటుందని అన్నారు. సమావేశంలో డిఆర్ఓ ఎం.గణపతి రావు, ఐసిడిఎస్ పిడి బి శాంతి శ్రీ, సర్వ శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి జయప్రకాష్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్కిల్ స్కాం కేసులో సుప్రీం కోర్టు తీర్పు

### ప్రతిపక్షాలకు, ఎల్లో మీడియా కు చెంపపెట్టు

### తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష నుండి తపపించుకోలేరు: ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి జనవరి 17,మేజర్‌న్యూస్:**మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎదుర్కొంటున్న స్కిల్ స్కాం కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రతిపక్షాలకు, ఎల్లో మీడియా కు చెంపపెట్టు అని బొబ్బిలి ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.ఈ మేరకు ఆయన బుధవారం పత్రికా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సిబి సిఐడి తో అరెస్టు చేసారు అని కోర్టు లో వేసిన విషయం తెలిసిందే. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏనాడూ తప్పు చేయలేదని,తాను నిర్దోషి అని చెప్పలేదన్నారు. 17 ఎ తనకు వర్తించదు దీని ద్వారా కేసు కొటటివేయమని మాత్రమే కోర్టుకు వెళ్ళడం జరిగిందనీ చెప్పారు.ఇప్పుడు ఏమని ఎల్లో మీడియా, ప్రతిపక్షాలు ఇప్పుడు ఏమని అరుస్తారో తెలపాలి:మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేసు కొట్టివేత కు సంబంధించి సుప్రీంకోర్టు నిరాకరించిందని దీనిపై ఎల్లో మీడియా, ప్రతిపక్షాలు ఇప్పుడు ఏమని అరుస్తారో తెలపాలని ఎమ్మెల్యే శంభంగి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కావాలని తనపై తప్పుడు కేసులు అన్యాయం గా బనాయించారని చంద్రబాబు, ఆయన మద్దతు దారులు గగ్గోలు పెట్టారని, ఇప్పుడు కోర్టు ఇచ్చిన తీర్పుపై ఏమని సమాధానం చెపుతారని ఎమ్మెల్యే శంభంగి ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రతి పక్షాలు, ఎల్లో మీడియా, టిడిపి నిజాలు మాట్లాడాలని ఎమ్మెల్యే శంభంగి హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎపుడు కూడా చట్టం తనపని తాను చేసుకుంటుందని అనే వారిని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తో అంది నిజం అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు శంభంగి వేణుగోపాల్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, జెసిఎస్ కన్వీనర్ విశ్వేశ్వర రావు లు పాల్గొన్నారు.

### ప్రపంచ దేశాలకు
## ఆధ్యాత్మిక గురువు భారత్
### - ఎం.పి.జీ వీ ఎల్ నరసింహా రావు



**విశాఖపట్నం, జనవరి 17, మేజర్‌న్యూస్** :ప్రపంచ దేశాలకు భారత్ ఆధ్యాత్మిక నాయకత్వం వహిస్తున్నదని బీజేపీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు అన్నారు. ప్రజా పిత బ్రహ్మ కుమరిస్ సంస్థ స్థాపించిన బ్రహ్మ బాబా 55 వ అవ్యక్త స్మృతి దినోత్సవం ప్రపంచ శాంతి దినంగా పాటిస్తున్నారు. ఈ సందర్భంగా డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం బ్రహ్మకుమారీస్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మిగతా 2లో

### సింహాచల అప్పన్న ఆలయంలో
## వైభవంగా గజేంద్ర మోక్షం
### తారా జువ్వల సందడికి పులకించి పోయిన భక్తులు

విశాఖపట్నం, జనవరి 17, మేజర్‌న్యూస్ :శ్రీ వరహాలక్ష్మీ దేవస్థానం సన్నిధిలో జరిగే ఉత్సవాల్లో ఒకటైన గజేంద్రమోక్షం కనుమ పండుగ రోజున అత్యంత వైభవంగా జరిగింది. అంటే మకర వేట కోసం స్వామివారు కొండ పైన బయలుదేరి మెట్ల మార్గం ద్వారా తొలి పవంచా వద్ద నుండి పైడితల్లి అమ్మవారి గుడి వరకు, అక్కడ నుండి స్వామి వారి పూల తోటకు నాదస్వర వేద మంత్రాలతో పూల తోటకు వేంచేసి అక్కడ అధిష్టింపజేసి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.దేవుడి పై భక్తి, విశ్వాసం ఉన్నవాళ్లకు దైవ కార్యాలలో జరిగే కొన్ని ఘటనలు అమితాశ్చర్యాన్ని, అంతులేని ఆనందాన్ని కలిగిస్తాయి. ఇందుకు తాజా ఉదాహరణ ఇది. కనుమ పండుగ సందర్భంగా సింహాచలం లోని శ్రీశ్రీశ్రీ వరహాలక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం లో అత్యంత వైభవంగా జరిగిన స్వామివారి మకర వేట లో నిర్వహించిన మిగతా 2లో

## ఏయూ ఉపకులపతిగా ఆచార్య ప్రసాద రెడ్డి
### - వీసీగా రెండో సారి నియామకం



**విశాఖపట్నం, జనవరి 17, మేజర్‌న్యూస్ :**ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని నియామకం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అభ్యున్నతికి అనునిత్యం కృషి చేసిన ఆచార్య ప్రసాద రెడ్డి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రెండవ పర్యాయం వర్సిటీ ఉపకులపతిగా ఆయనను నియమించింది. ఆచార్య ప్రసాద రెడ్డికి ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్డీ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఆచార్య జి. శశిభూషణ రావు, ఆచార్య వై. రాజేంద్ర ప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. నాక్ ఏ ప్లస్ ప్లస్ సాధనలో కీలకంగా నిలచిన ప్రసాద రెడ్డి దార్శినిక నిర్ణయాలు, ప్రతిభతో వర్సిటీ రూపరేఖలు మార్చిన విశిష్ట వ్యక్తిగా గుర్తింపు పొందారు. స్టార్టప్ ఇంక్యుబేషన్ కేంద్రాలతో ఏయూకి నూతన జవసత్వాలు తీసుకొచ్చిన ఘనత ప్రసాదరెడ్డికే దక్కుతుంది.

### ధాన్యం సేకరణలో రైతులకు
## ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు

సంక్షేమ పథకాలతో ఆనందంగా పండుగ జరుపుకున్న రైతాంగం : మంత్రి బొత్స సత్యనారాయణ
ఖరీఫ్ ధాన్యం సేకరణపై అధికారులతో సమీక్షించిన మంత్రి



**విజయనగరం బ్యూరో, జనవరి 17,మేజర్‌న్యూస్:**ప్రస్తుత ఖరీఫ్ సీజనులో జిల్లాలో ధాన్యం సేకరణలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు లోనుకాకుండా తాము పండించిన ధాన్యం విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యంకు వెనువెంటనే చెల్లింపులు చేయడం, వారికి మిగతా 2లో

### తూతూ మంత్రంగా
## గెడ్డ వాగుపై కల్వర్టు తొలగింపా..!

-జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మాకు పట్టవు-
- ప్రభుత్వ భూములు గెడ్డవాగులు ఆక్రమణదారులపై ఫిర్యాదులకు రెవెన్యూ అధికారుల వెనకంజు



**పరవాడ, జనవరి 17, మేజర్‌న్యూస్:** తూతూ మంత్రంగా జె సి బి తో గెడ్డ వాగుపై కల్వర్టు తొలగింపుకు శ్రీకారం చుట్టిన రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులపై ఫిర్యాదులకు మాత్రం వెనక%శీ%జు వేస్తున్నారు. సాక్షాత్తు జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మాకు పట్టవు అంటూ పరవాడ సర్వేనెంబర్ 304 గెడ్డవాగులో రాత్రికి రాత్రి కల్వర్టు రోడ్డు నిర్మించిన రియాల్టర్ పై చర్యలకు అధికారులు వెనకడుగు వేశారు. ఆక్రమణలు తొలగించడమే తమ పని అనే రీతిన రెవెన్యూ సిబ్బంది జెసిబి సహాయంతో గెడ్డవాగులో వేసిన పైపులపై మట్టిని కొంతమేర తొలగించారు. రియాల్టర్ దర్జాగా గెడ్డ వాగులో గ్రావెల్ తో నింపిన దానినీ తూ తూ మంత్రంగా తొలగింపు బాధ్యతను అధికారులు తీసుకుని చూపిస్తున్న అభిమానంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సుమారు కోటి రూపాయలు విలువైన గెడ్డవాగును కబ్జా చేసి దర్జాగా రోడ్డు నిర్మిస్తే రియాల్టర్ పైచర్యలకు అధికారులు వెనకాడుతున్న విషయంపై కొందరు న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు. పరవాడ మండలంలో ప్రభుత్వ భూములు ,గెడ్డ వాగులు ఆక్రమించుకున్న వారిపై చర్యలు ఉండవు అనే రీతిన ఇక్కడ రెవెన్యూ అధికారులు చెప్పకనే చెబుతున్నారు. ఇటీవల మండలంలో గల పెద ముషిడివాడ, దేశపాత్రుని వాని పాలెం , గొర్లి వానిపాలెం,పరవాడ వంటి గ్రామాల్లో ప్రభుత్వ భూములు గెడ్డ వాగులు ఆక్రమణ లు జరిగినట్లయితే వాటిని రెవెన్యూ సిబ్బంది తూతూ మంత్రంగా తొలగింపులు చేపట్టి ఉన్నతాధికారులకు మిగతా 2లో

### జనవరి 22న ఓటరు జాబితా
## ఫైనల్ పబ్లికేషను విడుదల



**పార్వతీపురం, జనవరి 17,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ చాంబరులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జనవరి 22వ తేదీన ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. తరువాత కూడా నామినేషన్ల చివరితేది వరకు ఫారం-6 ద్వారా కొత్త ఓటర్లుగా చేరుటకు అవకాశం ఉంటుందని, వారి పేర్లను సప్లిమెంటరీ జాబితా ద్వారా విడుదల చేయడంజరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు, అడ్రసు మార్పు, ఒకేడోరునెంబరు తదితర సమారు తొంబది అయిదు మిగతా 2లో

నాగూరు సర్పంచ్ శిరీషను

## ఘనంగా సన్మానించినగ్రామస్తులు

ఢిల్లీలోజరిగినజాతీయమహిళాకమిషన్ సదస్సులోప్రసంగించి నశిరీష
శిరీషకుఅరుదైనగౌరవం దక్కిందనిగ్రామస్తులుప్రశంస



**గరుగుబిల్లి,జనవరి17,మేజర్ న్యూస్:** పంచాయితీసే పార్ల మెంట్ తక్ కార్యక్రమంలో భాగముగా ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయమహిళా కమిషన్ సదస్సులో ప్రసంగిం చిన నాగూరు సర్పంచ్ కేతిరెడ్డి శిరీషను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా శ్రీ చంద్రశేఖరస్వామిఆలయ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి కూర్మి నాయుడు,బొత్స తవిటినా యుడుమాస్టారు,బొత్స అప్పలనాయుడు,కేతిరెడ్డి శైలజ,ఉపసర్పంచ్ మిరియాల రమణమ్మ,ప్రముఖ నఖచిత్ర కారులు పల్ల పరిశినాయుడు, అక్కేన వెంకటనాయుడులు సర్పంచ్ శిరీషకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీచంద్రశేఖర స్వామిఆలయ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి కూర్మినాయుడు మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో ని మానవవనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయమహిళా కమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ శిరీష పాల్గొని ప్రసంగిం చడంపట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.సన్మా న గ్రహీత శిరీష మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గ్రామపంచాయతీ అభివృ ద్ధికి తనవంతు కృషిచేస్తున్నాన న్నారు.అదేవిధంగా తనకు ఢిల్లీలో జరిగిన సదస్సులో ప్రసంగించేందుకు అరుదైన గౌరవం దక్కడంపట్ల గ్రామప్రజ లకు కృతజ్ఞతలు తెలియజేశా రు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి అచ్యుతరావు తదిత రులు పాల్గొన్నారు

## రావుపల్లిలోముగిసిన
## మేలుకొలుపు కార్యక్రమం

సూర్యం పంతులు, సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి,జనవరి17,మేజర్ న్యూస్:** మండలపరిధిలోని రావుపల్లి గ్రామంలో ధనుర్మా సం సందర్భంగా నెలరోజులు పాటు నిర్వహించిన "మేలుకొ లుపు" కార్యక్రమం సంక్రాంతి పండుగతో ముగిసింది.ఈమేర కు శ్రీఉమారామలింగేశ్వర స్వామిభజన మండలి ఆధ్వ ర్యంలో మేలుకొలుపు కార్య క్రమం జరిగింది. మేలు కొలుపు కార్యక్రమంలో భాగంగా ఆయా వీధులలో భజనకీర్తనలు పాడుకుంటూ మేలుకొలుపు కార్యక్రమమును నిర్వహించా రు.అదేవిధంగా మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా భక్తులు అందజేసే విరాళాలను గ్రామం లోనిశ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయముతో పాటు గ్రామంలోని రామాలయాల అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని శ్రీఉమారా మలింగేశ్వర స్వామిభజన మండలి సభ్యులు బంకుపల్లి సూర్యనారాయణశర్మ (సూర్యంపంతులు)బొంతాడ మహేశ్వరరావు(మహేష్), చింతాడ తవిటాచారి,చింతాడ రుద్రకోటేశ్వ రరావులుతదిత రులుతెలిపారు.1993నుంచి ధనుర్మాసం నెలరోజులు మేలు కొలుపు కార్యక్రమంను నిర్వ హించడ%శీ% జరుగుతుందని పేర్కొన్నారు.

## విజేతలుగా నిలిచిన
## టీములకు బహుమతులు అందజేత



**గరుగుబిల్లి,జనవరి17,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావివలస గ్రామంలో ఇటీవల గుంట్రెడ్డి అప్పలనాయుడు చిన్నమ్మిమరియు స్వర్గీయ పప్పల దశరథి జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన టీములకు మంగళవారం అరుకుపార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు మరి యు ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్(సుమన్) బహుమతులను అందజేశారు. ఈ టోర్నమెంట్ పోటీల్లో వీరఘ ట్టకు చెందిన క్రికెట్ టీము ప్రథమ బహుమతి సాధించగా రావివలసకు చెందిన టీము ద్వితీయ బహుమతిని కైవసం చేసుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలి పారు. మొదట బహుమతిగా పదివేల రూపాయల నగదుబహుమ తిని అందజేయగా ద్వితీయ బహుమతి ఐదువేల రూపా యలు నగదును అందజేశామ న్నారు.ఈకార్యక్రమంలో గుంట్రెడ్డి వెంకటనాయుడు, భానుమూర్తి,శ్రీనివాసరావు, గొర్లి కిషోర్ కుమార్,ఉపాధ్యా యులు గుంట్రెడ్డి సత్యనారా యణ,జి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రావివలసలో అయోధ్య
## రాముని అక్షింతలు వితరణ

రాంబాబు,త్రినాథరావు,తదితరులుఆధ్వర్యంలోఅక్షింతలు పంపిణీ



**గరుగుబిల్లి,జనవరి17,మేజర్ న్యూస్:** అయోధ్య నుంచి వచ్చిన రామస్పర్శిత అక్షిత లను మండల పరిధిలోని రావి వలస గ్రామములో ఆదివార%శీ% పంపిణీ చేశారు.ఈమేరకు సమరసతసేవా ఫౌండేషన్ సభ్యులు గు%శీ%ట్రేడ్డి రాంబాబు, మర్రాపు త్రినాధరావు,బోను మన్మధరావు,మంత్రబుడ్డి శ్రీరాములునాయుడు తదిత రుల ఆధ్వర్యంలో భజనచేసు కుంటూ అయోధ్యనుంచి వచ్చి న శ్రీరామస్పర్శిత అక్షింతలను గ్రామములోని ఆయా వీధుల లో ఇంటింటికి పంపిణీ చేశారు. అదేవిధముగా జైశ్రీరామ్, జైశ్రీరామ్,జైజై శ్రీరామ్ అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ ఈఅక్షింతలను పంపిణీ చేయ డం జరిగిందన్నారు.ఈకార్యక్ర మంలో సమరసత సేవఫౌండే షన్ సభ్యులు గుంట్రేడ్డి సురేష్ కుమార్,గుంట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రావుపల్లిలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు

న్యూజిలాండ్ నుంచివచ్చి నఆధ్యాత్మికవేత్తసన్నివాస్ దాస్
మాజీసర్పంచ్ గుళ్ళకాశినా యుడు,అన్నపూర్ణమ్మల
ఆధ్వర్యంలోకార్యక్రమం
శ్రీకృష్ణచైతన్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, జనవరి17, మేజర్న్యూస్:** భగవద్గీతలో ఉన్నవి భగవంతుడు స్వయంగా చెప్పి న వాక్యాలుఅని న్యూజిలాండ్ నుంచి రావుపల్లి విచ్చేసిన శ్రీకృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్)సన్నివాస్ దాస్ ప్రవచించారు.మండల పరిధి లోని రావుపల్లి గ్రామంలో న్యూజిలాండ్ శ్రీకృష్ణచైతన్య సంఘం(ఇస్కాన్) ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు కార్య క్రమంద్వారా భగవద్గీత,శ్రీమద్ భాగవతం గొప్పతనాన్ని సన్ని వాస్ దాస్ భక్తులకు ఉద్బో దించారు.ఈసందర్భంగా భక్తు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నివయసులవారు కుటుంబ సమేతంగా సాధనఎలా చేయా లో అనేవిషయంపై చక్కగా అదేవిధంగా ఐదు అంశాలపై ప్రవచించారు.నేనుఎవరు, శరీరంకాదు ఆత్మస్వరూపమని అదే విధముగా ఆధ్యాత్మిక శరీరము ఉన్నదని తెలియ జేశారు.నేను ఎక్కడ ఉన్నాను భౌతిక జగత్ ఈ భౌతిక జగత్తు లో గుణాలు సత్వ,రజో, తమో,గుణాలతో బోధింప బడిందన్నారు.ఈభౌతిక జగత్తులో అధిపతి ఎవరిని అంశంపై ప్రవచిస్తూ చెట్టు మొదలకు నీరుపోసిన తదుపరి ఆకులకు నీరు పోయవలసిన అవసరంలేదని తెలియజేస్తూ ఒక్కదేవాది దేవుడైన శ్రీకృష్ణ పరమాత్మని సేవించినంతనే ఇతర దేవత లందరూ సేవించ బడతారని ఈసందర్భంగా భక్తులకు తెలియజేశారు.శ్రీకృష్ణ నామ%శీ%కు ఎటువంటి తేడా లేదని హరేరామ హరే రామ, రామరామ,హరేహరే,అనే నామమును జపించడంవల్ల భగవంతునితో సంబంధం ఏర్పడి జీవితం కృష్ణమయ మవుతుందని వివరించారు. శ్రీకృష్ణభగవానుడికి మూడు శక్తులు ఉన్నాయని అవి ఏమిటంటే అంతరంగికశక్తి,(ఆధ్యాత్మికజగత్) బహి రంగశక్తి,(భౌతికజగత్) తటస్థ శక్తి(ఆత్మ)తటస్థశక్తినైననేను కార్యాలను అంతరంగిక శక్తి వైపు మలచడమేభక్తి యోగం అని ఆకర్మజీవున్ని బౌతికబ%శీ% దాల నుండి విముక్తి చేస్తుందని ప్రవచన ప్రసంగంలో పేర్కొన్నా రు.ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు ఆధ్యాత్మిక ప్రసంగంలో పాల్గొ న్న భక్తులకు అమృత ఆహార ము గురించి సవివరంగా వివ రించారు.ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం అనంతరం సన్ని వాస్ దాస్ ను ఘనంగా సన్మా నించారు.అదేవిధంగా 50భగ వద్గీతలను పంపిణీ చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమ మును ఏర్పాటు చేయడంపట్ల మాజీసర్పంచ్ గుళ్ళ కాశినా యుడు,అన్నపూర్ణమ్మలను పలువురు అభినందించారు. బొబ్బిలి ప్రభుత్వఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ గుళ్ళ రామ్ నరేష్,గుంట్రెడ్డి వెంకటనాయుడు,తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మలసాల భరత్



అనకాపల్లి, జనవరి 17, సూర్య ప్రతినిధి: ఎస్ డీ గ్రూప్స్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ ను వైసీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్, మలసాల కుమార్ రాజా తదితరులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసి కలిసి పనిచేద్దాం అని వైసీపీ గెలుపు మన భాధ్యత అంటూ కరచాలనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుంకరమెట్ట సూర్యనారాయణ స్వామీ దేవస్థానం చైర్మన్ కే ఎం నాయుడు, వైఎస్సార్సీపీ డాక్టర్స్ వింగ్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ బొడ్డెడ లక్ష్మీనర్సింహారావు, వైఎస్సార్సీపీ యువజన నాయకులు విల్లూరి వీర సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజనుల సమస్యల పరిష్కారంలో వైకాపా ప్రభుత్వం విఫలం

- జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం టౌన్ జనవరి 17(మేజర్ న్యూస్):గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. ఇకనైనా పట్టించుకోక పోతే తీవ్రంగా ఉద్య మిస్తామని హెచ్చరించారు.బుధవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో శృంగవరపుకోట మండలం మూలబొడ్డవర పంచాయితీ శివారు చిట్టెంపాడుకు చెందిన మాదల గంగులు ఎదుర్కొన్న హృదయ విదారక సంఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లోవైద్య పరిస్థితులకు ఈ ఘటన అద్దం పడుతోందన్నారు. రోజుల వ్యవధిలో కుమారుడుని, భార్యను కోల్పోయిన గంగులు ..తన భార్య మృతదేహాన్ని ద్విచక్రవాహనంపైన కొద్దిదూరం, డోలీపైన మరికొంతదూరం అవస్థలు పడి స్వస్థలానికి తీసుకెళ్లడం రాష్ట్రంలో మారుమూల గిరిజనులు ఎదుర్కొంటున్న పరిస్థితులను కళ్లకు కడుతోందన్నారు. వైకాపా పాలనలో గిరిజనలకు సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. కనీసం మృతదేహాన్ని తరలించేందుకు కూడా ఎటువంటి రవాణా సౌకర్యం లేకపోవడందురదృష్టకరమన్నారు.గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో.. ఈ డోలీ మోతలతో సకాలంలో వైద్యం అందక గిరిజనల ప్రాణాలు గాల్లో కలసి పోతున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు.అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైకాపా పాలకులు ఈ సంఘటనకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.గిరిజనులను ఓటుబ్యాంకుగా వాడుకునే వారికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ప్రజా సమస్యలు పట్టని వైకాపా ప్రభుత్వాన్ని మరో మూడు నెలల్లో సాగనంపుతారని మండిపడ్డారు.ఏజెన్సీ గ్రామాల్లో నిర్వహిస్తున్న మైనింగ్ కార్యకలాపాలు నేపథ్యంలో ప్రభుత్వానికి వచ్చే మైనింగ్ ఆదాయంతో గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.అలాగే గిరిజన గ్రామాల్లో రహదారు లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, గృహనిర్మాణం, కొండపోడు పట్టాలు వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారుగిరిజనుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు

# ఎరకాలమ్మను దర్శించుకున్న భక్తులు

- జనసంద్రంగా మారిన రైవాడ జలాశయం



దేవరాపల్లి, జనవరి 17 (మేజర్ న్యూస్) : మండలంలోని రైవాడ జలాశయం ఒడ్డున ఉన్న ఎరకాలమ్మ తీర్థ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి దీప, ధూప, నైవేద్యములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో రైవాడ జలాశయం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా వైసిపి, టిడిపి నాయకులు ఎరకాలమ్మను దర్శించుకున్నారు.రైవాడ తీర్థానికి జనం పోటెత్తడంతో సుమారుగా రెండు గంటల పాటు ట్రాఫిక్ సమస్య నెలకొంది.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## రావివలసలో పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక



గరుగుబిల్లి,జనవరి17మజర న్యూస: మండల పరిధిలోని రావివలస జిల్లాపరిషత్ ఉన్న త పాఠశాలలో 1986- 1991 మధ్యలో చదువుకున్న పూర్వ విద్యార్థుల"ఆత్మీయకలయిక" కార్యక్రమంను బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యా ర్థుల అపూర్వకలయిక నిర్వహించిన సందర్భంగా చదువుకున్న రోజులలో తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసు కున్నారు.అదేవిధంగా విద్యా ర్థులు ఒకరి నొకరు కలుసుకుని వారివారి కుటుంబ పరిస్థితులు మరియు యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. పాఠశాలలో విద్యనభ్యసించిన రోజులలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక సందర్భముగా గురువులు మురళీకృష్ణ, కృష్ణమాచార్యులు,ఎం వెంకటరమణ మూర్తి,కె వెంకటరావు,అల్లు దాలినా యుడు,మర్రాపు నాగభూష ణరావు,పి గణపతిలను శాలువాలుకప్పి ఘనంగా సన్మానించారు.అదేవిధంగా ఈకార్యక్రమానికి ముఖ్యఅ తిథులుగా హాజరైన డాక్టర్ వెంగళ శివున్నాయుడు,రంపా వెంకటరమణమూర్తిలను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులందరము ఒకే చోట కలవడం తమకెంతో ఆనందం గా ఉందని ఈసందర్భంగా పేర్కొన్నారు

# ఘనంగా నారితల్లమ్మ తీర్థ మహోత్సవం

- ఉత్సాహంగా సాగిన ఎడ్ల పరుగు ప్రదర్శన



దేవరాపల్లి, జనవరి 17 (మేజర్ న్యూస్) :మండలంలోని ఎన్.గజపతినగరం నారితల్లమ్మ పేరంటాలు తీర్థమహోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఎడ్ల బండ్ల పరుగు ప్రదర్శన హోరాహోరీగా జరిగాయి. ఈపోటీలలో జిల్లా వ్యాప్తంగా 12 ఎడ్ల బండ్లు పాల్గొన్నాయి. రసవత్తరంగా సాగిన ఈ పోటీలలో అర్జునగిరికి చెందిన పరవాడ నాయుడు ఎడ్లుప్రథమ స్థానంలో నిలిచాయి. ద్వితీయ స్థానంలో కేజె.పురంకు చెందిన కొయిలాడ మోహన్ ఎడ్లు, తృతీయ స్థానంలో నర్సయ్యపేట ఎడ్లు నిలిచాయి. నాల్గవ స్థానంలో లెక్కలవానిపాలెం ఎడ్లు, ఐదవ స్థానంలో లక్ష్మీపురం ఎడ్లు, ఆరవ స్థానంలో లెక్కలవానిపాలెం, ఏడు, శివ స్థానాల్లో లక్కవరం ఎడ్లు నిలిచాయి. వరుసగా 20 వేలు, 15 వేలు, 12వేలు, 10 వేలు, 8వేలు, 6వేలు, 5వేలు, 4వేలు, 3వేలు చొప్పున నగదు బహుతులను జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, స్థానిక గ్రామ పెద్దలు చేతులు మీదుగా అందజేశారు. తెల్లవారు జాము నుండి పలువురు భక్తులు, నాయుకులు, జాప్రతినిధులు నారితల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు

## ఫ్యామిలీ ఫిజీషియన్ తో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం



### వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్.

దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంతో ప్రతి ఒక్కరికి మెరువైన వైద్య సేవలు అందుతున్నాయని మండల వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్ చెప్పారు. మండలంలోని కంద్రుమ్ పంచాయతీ కేంద్రంలో బుధవారం దుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టలేదని, వైసిపి ప్రభుత్వం మాత్రం సామాన్య వ్యక్తికి కూడా మెరువైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి అంబికా రమణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తానంలో మద్యం పట్టివేత

పరవాడ జనవరి 17 మేజర్ న్యూస్:తానం గ్రామంలో అక్రమముగా మద్య అమ్మకాల నిర్వహిస్తున్న మహిళపై పోలీసులు దాడులు చేసి అక్రమ మద్యం సీసాలతో పాటు ఆమెను అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. అక్రమ మద్యం పట్టివేత పై సీఐ బాల సూర్యరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తానా%శీ% గ్రామానికి చెందిన ధనా పాన్ షాప్ నందు యజమాని ముగి ధన ప్రభుత్వ మద్యమును నిల్వ ఉంచి అమ్ముతున్నారని సమాచారంతో ఎస్సై తేజేశ్వరరావు సిబ్బందితో దాడులు చేయగా పాన్ షాప్ నందు 24 మద్యం సీసాలు దొరికాయని వాటి ని సీజ్ చేసి , అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉండడం వాటిని అమ్మకాలు చేస్తున్న షాపు యజమాని ధనాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మండలంలో ఎక్కడైనా అక్రమ మద్యం నిల్వలు ఉన్నచో లేదా అక్రమ అమ్మకాలు జరిగినచో వెంటనే అరవాడ పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నానని అన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు



గరుగుబిల్లి, జనవరి17, మేజర్న్యూస్: మండలపరిధిలోనిఉల్లిభద్ర గ్రామంలోనిఆయా వీధుల్లో వీధిదీపాలుఏర్పాటుకుతగుచర్యలు చేపట్టారు. ఈమేరకు గ్రామంలోని ఆయావీధుల్లోని పాడైన వీధి దీపాలను తొలగిం చి కొత్త బల్బులను వేయడం జరుగుతుందని గ్రామపంచాయతీ సర్పంచ్ శెట్టి. దివ్యలక్ష్మి, గ్రామపంచాయతీ కార్య దర్శి ఉప్పల పెదకోటేశ్వరరావు లు తెలిపారు.గ్రామంలోని ఆయా వీధిలోని పాడైన బల్బు లను తొలగించి కొత్త బల్బుల నువేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో పూర్తి స్థాయిలో పారిశుధ్య%శీ% మెరు గుపరిచేందుకు చర్యలుచే పట్టడంజరిగిందనితెలిపారు.

### బొండపల్లి ఎస్.ఐ.ను కలిసిన గౌరినాయుడు



**బొండపల్లి జనవరి 17,మేజర్న్యూస్:**బొండపల్లి ఎస్.ఐ.కె.లక్ష్మణరావు ను బుధవారం జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరినాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తలి గౌరినాయుడు పలు విషయాలపై ఎస్.ఐ.లక్ష్మణరావు తో చర్చించారు

### అనారోగ్యంతో బాధపడుతున్న
### సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పరవాడ, జనవరి 17 ,మేజర్న్యూస్:**మండలంలో గల తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను గత కొన్ని రోజులు గా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అని తెలుసుకొని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ బుధవారం తిక్కవానిపాలెం చేరుకుని సర్పంచ్ మషేను ను పరామర్శించారు. ఎమ్మెల్యే అదీప్ వెంట వైసిపి సిఈ సి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ మండల వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, ఇతర వై.సి.పి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం



పాయకరావుపేట జనవరి 17 మేజర్ న్యూస్:భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా గోపాలపట్నం గ్రామంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం భారత్ చైతన్య యువజన పార్టీ యువ నాయకుడు కొర్ని నాని ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో నక్క రాజులు , ఇసరపు శివ,నక్క జాన్,కొర్ని మంగరాజు,కుండల సాయి,కొర్ని అప్పలరాజు,చందక దుర్గా స్వామి, మహిళలు పాల్గొన్నారు.

### గంపల నూకరాజు కుటుంబాన్ని పరామర్శించిన
### కంబాల జోగులు,గొల్ల బాబురావు.



పాయకరావుపేట జనవరి 17 మేజర్ న్యూస్:పెదరాంబద్రపురం గ్రామంలో ఇటీవలే హత్యకు గురైన గంపల నూకరాజు కుటుంబ సభ్యులను రాజాం ఎమ్మెల్యే,వైకాపా పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు,పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు బుధవారం పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు,ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కల రామారావు,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,త్రిపర్ణ సత్యనారాయణ, త్రిపర్ణ శ్రీను,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ,గేదెల చిన్న అప్పలరాజు, చక్రవర్తి,తెరపల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ



తెర్లాం, జనవరి 17, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయితీలను అభివృద్ధి చేసుకోడానికి భారత రాజ్యాంగం 73వ సవరణ ద్వారా 11వ షెడ్యూల్లో గ్రామ పంచాయతీలకు గల 29 అంశాలకు సంబంధించిన పనులు చేపట్టాలని ఎంపిడిఓ ఎస్ రామకృష్ణ తెలిపారు. బుధ వారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శుల తో పంచాయితీ అభివృద్ధి పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్ప న సామాజిక న్యాయం సాధించడం అనేది గ్రామపంచాయతీల యొక్క ప్రాథమిక విధి అని తెలిపారు పంచాయతీ అభివృద్ధికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, స్థానికీకరణ యొక్క ప్రాధాన్యతను సాధించడానికి పేదరికం లేని మెరుగైన జీవనోపాధుల గ్రామం రూపుదిద్దాలని ఆరోగ్యకరమైన గ్రామం గా అభివృద్ధి పరచాలన్నారు. స్నేహపూర్వక గ్రామం సమృద్ధిగా నీరు వున్న గ్రామం పరిశుభ్ర త హరిత గ్రామం స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామం సామాజిక న్యాయం మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామం సుపరిపాలన కలిగిన గ్రామం మహిళల స్నేహపూర్వక గ్రామం గా అభివృద్ధి కి నాంది పలకాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన శిక్షణా కార్యక్రమం మండల సూపరిండెంట్ డి.వి .అప్పారావు పంచాయతీరాజ్ ఇంజనీర్ రాజశేఖర్ ఈవోపీఆర్డి నీలిమ టి.ఓ.టి.లు సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదుల పై కేసులు నమోదు



వంగర, జనవరి 17, మేజర్‌న్యూస్: వంగర మండలంలో ని లక్ష్మింపేట గ్రామంలో మంగళవారం నాడు జరిగిన ఘర్షణలో ఇరు పార్టీలు ఇచ్చిన ఫిర్యాదుల పై కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ ఏ.శ్రీనివాస చక్రవర్తి,రాజాం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, వంగర ఎస్. ఐ జనార్దన నాయుడు లు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం కేసులు వివరాలు ఈ విధంగాఉన్నాయి. మంగళ వారం నాడు మన్యం జిల్లా బలిజి పేట మండలం అంపావల్లిగ్రామానికి చెందిన పొట్నూరు శివప్రసాద్ భోగి వెంకటేశ్వర రావు,వీరితోపాటు లక్ష్మింపేట గ్రామానికి చెందిన పొట్నూరు శ్రీనివాసరావులు లక్ష్మింపేటగ్రామం నకు ఒకరిని పరామర్శించడానికి అంపావల్లి గ్రామం నుండి కారు మీదను వస్తుండగా, ఎదరగా చిత్తిరి దుర్గా ప్రసాద్ వస్తున్నప్పుడు కారు,బైకులు ఎదరెద రైనందున ఈ ఇరు పార్టీల మధ్య ఘర్షణ చెలరేగి కేసులు వరకూ వచ్చింది.లక్ష్మింపేట గ్రామానికి చెందిన చిత్తిరి దుర్గాప్రసాద్ రావు తనను ఈ ముగ్గురూ తాను ఎస్.సీ కులానికి చెందిన వాడై నందున నాకులం పేరుతోదూషించి,కొట్టారని, మోటారు సైకిల్ తాళం తీసు కున్నట్లు తదితర అంశాలపై వంగర పోలీసుస్టేషన్ కు ఫిర్యాదు చేశారు.అదేవిధంగాతన కారు తాళంను తీసుకొని లక్ష్మింపేటగ్రామానికి చెందిన చిత్తి రి దుర్గా ప్రసాద్ తదితరులు తననూ ఇష్టా ను సారంగా కొట్టారని పొట్నూరు శ్రీనివాస రావు, పొట్నూరుశివప్రసాద్ తదితరులు ఇచ్చిన ఫిర్యాదుల పై కేసులు నమోదు చేశారు. చిత్తిరి దుర్గా ప్రసాద్ రావు ఇచ్చిన ఫిర్యాదు మీదను ఎస్.సీ అట్రాసిటీ కేసు నమోదు చేయటం తో ఈ ఎస్. సీ అట్రాసిటీ కేసు పై బుధవారం నాడు డిఎస్పీ ఏ.శ్రీనివాస చక్రవర్తి ఇన్విస్టి గేషన్ నిమిత్తం లక్ష్మింపేట వచ్చి బూరాడ రథాలు, బూరడ ప్రశాంత్, బూరాడ కసాలు స్టేట్మెంట్‌లను రికార్డుచేశారు. ప్రస్తుతం ఈ కేసుపైదర్యాప్తు జరుగుతుంది. వారు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిరస్మరణీయులు

**-డిసిఎంఎస్ చైర్ పర్సన్ డా.అవనాపు భావన**



విజయనగరం టౌన్, జనవరి 17, మేజర్‌న్యూస్: భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మహనీయుడని, భరత జాతికి ఆదర్శ ప్రాయుడు, చిరస్మరణీయులని ఉమ్మడి విజయన గరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసై టీ చైర్ పర్సన్ డాక్టర్ అవ నాపు భావన అభివర్ణించారు. ఈ నెల 19వ తేదీన విజయవాడ స్వరాజ్ మైదా నంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ స్మృతివనాన్ని మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సుమారు 19 ఎకరాలలో దాదాపు 400 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిం చిన అంబేడ్కర్ స్మృతివనం, కాంస్య విగ్రహావిష్కరణ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోతుందని ఆమె పేర్కొన్నారు. అంబేడ్కర్ విగ్రహం పాదపీఠంతో కలిపి 210 అడుగులు ఉంటుందని దేశంలోని అతిపెద్ద విగ్రహాలలో మూడోదిగా నిలుస్తుందని అన్నారు. స్మృతివనంలోని అంబేడ్కర్ ఎక్స్పీరియన్స్ సెంటర్, సుమారు 3 వేల మంది కూర్చోవడానికి వీలుగా మల్టీ కన్వెన్షన్ సెంటర్, లైబ్రరీ, మినీ థియేటర్, ఫుడ్ కోర్టు, చిన్నారు లకు ప్లే ఏరియా, గార్డెన్లు, మ్యూజిక్ ఫౌంటెయిన్, వాటర్ ఫౌంటెయిన్లు కూ డా సీఎం జగన్ గారు ప్రారంభి స్తారని వివరించారు. స్మృతివనం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోనే అద్భుతమైన కళాఖండంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని, స్మృతివనాన్ని తీర్చిదిద్దా రని, విజయవాడకే ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంద న్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది హాజరవుతు న్నారని తెలిపారు. సామాజిక సాధి కారత, సమతుల్యతను సాధించడం ద్వారా అంబేడ్కర్ ఆశయ సాధనకు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు. ఆమహానీయుని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని డిసిఎంఎస్ చైర్ పర్సన్ అవనాపు భావన విజ్ఞప్తి చేశారు.

## జీవో 11 ప్రకారం వేతనాలు చెల్లించాలి



బొబ్బిలి, జనవరి 17, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలోని ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు జీవో 11 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. జీవో 11 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ బుధవారం కమిషనర్ ఎస్.శ్రీనివాసరావుకు ఇంజినీరింగ్ విభాగ కార్మికుల వివరాలు అందజేశారు. జీవో ప్రకారం వేతనా లు చెల్లిస్తామని సమ్మె చర్చల్లో ప్రభుత్వం హామీ ఇచ్చిందని, హామీ అమలు చేయా లని కోరారు. మున్సిపాలిటీలో ఇంజినీరింగ్ కార్మికులు ఎంతమంది పని చేస్తున్నా రు, వారికి చెల్లిస్తున్న వేతనాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కమిషనర్ ను కోరారు. హామీలను అమలు చేయకపోతే పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహ ప్రారంభ ఏర్పాట్ల ను పరిశీలిస్తున్న చిన్న శ్రీను



విజయనగరం టౌన్, జనవరి 17, మెజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భారతదేశంలో మొట్ట మొదటిసారిగా స్వరాజ్ మైదానంలో 85 అడుగుల పెడ స్టల్ పై 125 అడుగుల ఎత్తుతో నిర్మించిన అంబేడ్కర్ విగ్రహం మరియు అంబేడ్కర్ స్మృతివనం నిర్మించి ఈ నెల 19 వ తేదీన ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సవ చేస్తున్న కార్యక్రమంలో బాగంగా రాష్ట్రం మొత్తం అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున వస్తున్న అభిమానులు, నాయుకులు అందరికీ రవాణా మరియు ఇతర ఏర్పాట్ల ఇంచార్జి బాధ్యతలు లలో బాగంగా ఏర్పాట్లు ను విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా.వైయస్ ఆర్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) బుధవారం పరిశీలించారు.వారితో పాటు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, విజయవాడ శాసన సభ్యులు మాజీ మంత్రి వెళ్ళంపల్లి శ్రీనివాస్ కృష్ణా జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్.పి గారు, విజయవాడ పార్లమెంటు ఇంచార్జీ కేశినాని నాని అధికారులు పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## భవనాలు పూర్తయిన బిల్లు లేవు

రామభద్రపురం, జనవరి 17, మేజర్‌న్యూస్: మండల పరిధిలో భూసాయ వలస గ్రామంలో రైతు భరోసా కేంద్రం వెల్విన్ భవనము పూర్తయి నెలలుకావస్తున్న బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు భూసాయ వలస గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికీ భవనాలు కు ఎం బుక్ రికార్డింగ్ చేయలేదని లక్షల ఖర్చు పెట్టి భవనాలు నిర్మిస్తే వాటి పరిస్థితి ఏమిటి ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిం చి పెండింగ్ బిల్లులు చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# సూర్య 17వ విజయనగరం

## శానిటరీ ఇన్స్పెక్టర్ శివకుమార్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మురళి



బొబ్బిలి, జనవరి 17, మేజర్‌న్యూస్: బొబ్బిలి పురపాలక సంఘం శానిటేషన్ సిబ్బందిలో సేవలు అందిస్తున్నటువంటి ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ కట్టా శివకుమార్ నిన్న (మంగళవారం) రాత్రి ట్రు వీలేర్ స్కూటర్ పై ప్రయాణం చేస్తుండగా అనుకోకుండా ప్రమాదం జరిగింది .ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణ రావు ఆయన్ను పరామర్శించారు. అనంతరం ఆయనతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఏ సమయానికైనా హాజరు కావచ్చు?

వంగర, జనవరి 17, మేజర్‌న్యూస్: వంగర మండలంలో మండల అభివృద్ధి అధికారి,తదితర కొన్నికార్యాలయాల అధికారులు,తదితర సిబ్బంది ఏ సమయానికి ఎవరు ఎప్పుడు హాజరౌతారోనన్నది వారి ఇ ష్టమేనన్నది చెప్పకతప్పదు.గత కొన్ని రోజులుగా అందులో పనిచేస్తున్న సిబ్బంది ఎన్ని గంటలకు హాజరైనప్టకీ అడిగే నాథుడే లేరన్న ది బుధవారం నాడు వంగర ప్రస్తుత ఎంపిడివో త్రినాధరావు సమాదానాన్ని బట్టి అర్థం కాక తప్పదు. ఒక మండల అభివృద్ధి అధికారి తన కార్యాలయాని కే స్టాఫ్ ఎప్పుడు కార్యాలయానికి హాజరు వారి ఇష్టానికి విడచి పెడితే,సిబ్బంది వారి ఇష్టాను సారంగా హాజరౌతుంటే, ఇది వారి అ సమర్థతనాలో, చేతకాని తనం అనుకోవాలో అంతుబట్టడం లేదు.కార్యాలయం ఉదయం 10.30 కు శలవు రోజులు తప్పప్ర తిదినం హాజరు కావలసి ఉంటుంది.ఈ రోజు ప్రస్తుత ఎంపీడీవో త్రినాథ రావు కల్ల ముందు నుండియే ఆ కర్యాలయం నకు ఉదయం 10.30 గంటలకు హాజరు కావలసిన జూనియర్ అసిస్టెంట్ ఉదయం 11.30 గంటలకు ఎంపిడివో కార్యాలయానికి హాజరైననూ కనీసం పట్టించుకోక పోవటం పలువురిని అచ్చర్యా నికి గురిచేసింది.ఇలంటి పరిస్థితి ఇక్కడ ఉన్నప్ప టికీ అడిగే వారే లేరన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏమం టే ఆలస్యం నకు కారణాలు ఏమిటో నన్నది ప్రశ్నించిన దాఖలాల్లేవు.అంతే కా కుండా ఎంజీ ఎన్ అర్ జీ ఎస్ ఏపివో కార్యాలయం నకు ఆలస్యంగా హాజరు కావటం కనిపిస్తోంది.అంతే కాకుండా రైతు ఉత్పత్తిదారుల ఏపీఎం ఆ కార్యాల యానికి ఉదయం ఎప్పుడు కార్యాలయానికి వస్తారో, మండల కేంద్రం లో గల ప్రభుత్వ కార్యాలయాల అధికారులు,సిబ్బంది పనితీరు ఈ విధంగా ఉంటే, మరి ఈ మారు మూల మండలంలో గల గ్రామాల్లో ఉన్నటువంటి కొన్ని గ్రామాల్లో సచి వాలయాల సిబ్బంది హాజరు అంతంతమాత్రంగానే ఉండటం, కొన్ని సచివాయాల పూర్తిగా స్టాఫ్ బదిలీ కావటం వల్ల సిబ్బంది లేక వెల వెల బోతున్నాయి. అంతే కా కుండా పూర్తిస్థాయి ఎంపీడీవో ఇటీవల శలవుపై వెళ్లిన సంగతి విదితమే. ఎంపీడీ వో కార్యాలయానికి జూనియర్ అసిస్టెంట్ ఆలస్యం గా 11.30 గంటలకు,తదితర కార్యాలయాల పరిస్థితి పై ఎంపీడీవోకార్యాలయ సూపరింటెం డెంట్,ప్రస్తుత ఎఫ్ ఏ సీ ఎంపిడివో త్రినాదరావును సంప్రదించగా అలస్య మౌతుంది మరి,అంటూ దాట వెస్తూ సచివాలయాలకు వెల్ల నున్నట్లు వివరించారు.

# పూర్వ విద్యార్థుల కలయిక



వంగర, జనవరి 17, మేజర్‌న్యూస్: ఈ మండలం ఎం సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 మధ్యలో చదువుకున్న 10వ తరగతి కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమం పేరుతో పూర్వ విద్యార్థులంతా బుధవారం నాడు ఎం సీతారాంపురం జిల్లా పరిషత్ పాఠశాలలో కలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లో తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుని నెమరు వేసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులంతా ఒకరినొకరు కలుసుకొని వారి వారి కుటుంబ పరిస్థితులు, స్థితిగతులను చెప్పుకొని జ్ఞాపకాలను పంచుకున్నారు. తదనంతరం వారి యోగక్షేమాలను అడిగి ఒకరినొకరు తెలుసుకొని ఆనందపడ్డారు. అప్పట్లో పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. తదనంతరం వారు చదువుకున్న రోజుల్లో విద్యను అభ్యసించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, గురువులను స్మరించుకొని, వారు నేర్పిన విద్యని నేర్చుకొని, వివిధ హోదాల్లో అభివృద్ధి చెంది ఒక్కొక్క విద్యార్థి జీవిత కథలను సభలో చెప్పుకున్నారు. అనంతరం గురువులకు వందనాలు స్వీకరించి, వారిని గౌరవంగా సాగనంపారు. ముందుగా వారి జ్ఞాపకాలను విడమరిచిన తరువాత అందరూ ఒక దగ్గరకు చేరుకొని భోజనాలు స్వీకరించి, ఆ పాఠశాలకు తమ వంతు సహకారంగా రానున్న రోజుల్లో 10వ తరగతి రిజల్ట్ లో ఫస్ట్ వచ్చిన విద్యార్థికి నగదు బహుమతి ఇప్పటినుండి ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గురువులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య 17వ పార్వతీపురం

## చిన పోలమాంబ అమ్మవారికి వెండి వక్షస్థలం వితరణ!



మక్కువ, జనవరి 17, మేజర్‌న్యూస్: మన్యం జిల్లా మక్కువ మండలంలోని శంబర గ్రామంలో కొలువైయున్న ఉత్తరాంధ్రుల కొంగు బంగారం, గిరిజన ఆరాధ్య దేవత, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లీ శ్రీ చిన పోలమాంబ అమ్మవారికి వెండి వక్షస్థలం వితరణ గావించారు. బుధవారం ఆలయ కార్యనిర్వాహనాధికారి వివి సూర్యనారాయణ తెలిపిన వివరాలు యిలా వున్నాయి! విశాఖపట్నం జిల్లా పెందుర్తి వాస్తవ్యులు సాయికిరణ్ రమ్యకీర్తి దంపతులు చదురుగుడి అమ్మవారికి వెండి వక్షస్థలం విరాళంగా ఇచ్చినట్లు తెలిపేరు. సుమారుగా ఒక లక్ష అరవై వేలు రూపాయిలతో, 1 కేజీ 600 గ్రాములు వెండితో తయారు చేయించి నట్లు దంపతులు తెలిపేరని అన్నారు.. ముందుగా వెండి ఆభరణమును మంగళ వాయిధ్యాలతో బాజాభజన్త్రీలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా! ఆలయ మండపం వద్దకు తెచ్చి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం చదురుగుడి అమ్మవారికి అలంకరణ చేయడమైనదన్నారు. దాతలకు అమ్మవారు తీర్థప్రసాదాలు అందించి, అమ్మవారి ఆశీస్సులు, అనుగ్రహం వారికీ ఎల్లవేళలా ఉంటాయన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, పోడుపురెడ్డి సన్యాసినాయుడు, గంజి బుచ్చినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# తుది ముసాయిదా విడుదల

పార్వతీపురం, జనవరి 17, మేజర్‌న్యూస్: జాబితా ఫైనల్ పబ్లికేషను ఈనెల 22న విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ చాంబరులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడు తూ జనవరి 22వ తేదీన ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. తరువాత కూడా నామినేషన్ల చివరితేది వరకు ఫారం-6 ద్వారా కొత్త ఓటర్లుగా చేరుటకు అవకాశం ఉంటుంద ని, వారి పేర్లను సప్లిమెంటరీ జాబితా ద్వారా విడుదల చేయడంజరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు, అడ్రసు మార్పు, ఒకేడోరునెంబరు తదితర సమారు తొంబది అయిదు వేల సవరణలు చేసి సరిదిద్దడంజరిగిందని తెలిపారు. శుద్ధమైన ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో ప్రతి విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్ఠికి తీసుకురావడం జరిగిందన్నా రు. ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లపై ప్రజలకు అవగాహన కల్పించుటకు జిల్లాలో శాశ్వ త సెంటర్లు, మొబైల్ ప్రదర్శన వ్యాన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఎన్నిక ల కార్యాలయం మరియు రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయం లేదా రెవెన్యూ సబ్-డివిజన్ అధికారుల వద్ద శాశ్వత సెంటర్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొబైల్ ప్రదర్శన వ్యాన్ ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ వ్యాన్ షెడ్యూలు ముందుగా తెలియజేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రజలను పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఆర్డీవో జె. వెంకటరావు మాట్లాడుతూ జనవరి 1, 2024 నాటికి ప్రతిపాదిత ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో మొత్తం ఓటర్లు 7,70,525 మంది కాగా వారిలో 3,76,220 మంది పురుషులు, 3,94,240 మహిళలు, 65 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాపై జనవరి 17వ తేదీ వరకు వచ్చిన క్లైములు, అభ్యంతరాలను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 186354 ఫారాలు స్వీకరించగా, వాటిలో 179811 ఫారాలు పరిష్కరించి ఓటరుజాబితాలో చేర్చడం జరిగిందని, 1262 ఆమోదం చేయడం జరిగిందని, 4991 తిరస్కరణకుగురయ్యాయని, 290 పరిష్కరించవలసి ఉన్నదని తెలిపారు. ఈ సమావేశంలో బి.జె.పి. పార్టీ ప్రతినిధి పారిశర్ల అప్పారావు, టిడిపి ప్రతినిధి జి. వెంకటనాయుడు, సిపిఐ(ఎం) ప్రతినిధి రెడ్డి వేణు, బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి టి. వెంకటరమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సిహెచ్. సంతోష్ కుమార్, ఎస్. ఉమామహేశ్వరరావు పాల్గొని జిల్లాలో చేపట్టిన ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తంచేసారు. ఓటరు జాబితా తయారీ ప్రకియలో ప్రతి విషయాన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం వలన ఓటరు జాబితా తయారీపై అనుమానాలకు అవకాశం లేకుండా పోయిందని, రాష్టంలోనే ఎటువంటి పిర్యాదులు రాని జిల్లాగా మన జిల్లా ఉందని, స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీలో ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# 19న జిల్లాలో జన్ భగీధరి కార్యక్రమం



పార్వతీపురం, జనవరి 19 : జిల్లాలో జన్ భగీధరి కార్యక్రమం ఈ నెల 19వ తేదిన నిర్వహించడం జరుగుతుందని, దీనిని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు అన్నారు. జన్ భగీదరి కార్యక్రమంపై బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 19వ తేదీన విజయవాడలో 125 అడుగుల ఎత్తు గల విగ్రహావిష్కరణ జరుగుతుందని అందులో భాగంగా జన్ భగీదరి కార్యక్రమంను జిల్లాలో 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19వ తేదీ ఉదయం 7 గంటలకు సెయింట్ పీటర్స్ పాఠశాల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు మారథాన్ జరుగుతుందని, అనంతరం మానవహారం ఉంటుందని అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని యువత పెద్ద ఎత్తున రక్తదానంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉదయం 11 గంటల నుండి ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరం ప్రాంగణంలో అంబేడ్కర్ జీవిత చరిత్రపై ఛాయా చిత్ర ప్రదర్శన, సిగ్నేచర్ కాంపెయిన్, సభ జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. సామాజిక న్యాయం అవగాహన కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ కుమార్, జిల్లా సాంఘిక సంక్షమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటేశ్వర రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా ప్రజా రవాణా అధికారి టివిఎస్ సుధాకర్, మునిసిపల్ కమీషనర్ జె రామ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 37రోజులుగా చేపడుతున్న నిరసన దీక్షలు కు మద్దతు

**- మాజీ ఎంఎంసి చైర్మన్**



కురుపాం, జనవరి 17, మేజర్‌న్యూస్: కురుపాం మండల కేంద్రంలో అంగన్వాడీ దీర్ఘకాలిక సమస్యలు పై గత 37రోజులుగా చేపడుతున్న నిరసన దీక్షలు కు మద్దతు గా మాజీ ఎంఎంసి చైర్మన్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ దీక్షా శిబిరానికి వెళ్ళి బుధవారం సంఘీభావం తెలిపారు. సంక్రాంతి, కనుమ పండుగ లెక్క చేయకుండా పోరాటం చేస్తున్న అంగన్వాడీలకు ఆత్మీయ విందు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా తెలు గు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ మాట్లాడుతూ మోస పూరిత హామీలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంగన్వా డీ సమస్యలు గాలికి వదిలేశారన్నారు.గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్వాడీ జీతాలు 7వేలరూపాయలు నుంచి 10500/-కు పెంచి అండగా నిలిచారని అన్నారు. 37రోజుల సుధీర్ఘ పోరాటం చేస్తున్న కనీసం స్పందించక పోవడం మొండి వైఖరి కి నిదర్శనం అని అన్నారు.రానున్న ఎన్నికలు లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు...ఈ కార్యక్రమం లో కురుపాం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొండయ్య, జనసేన నాయకులు వంశీ, బోటు గౌరీ, లైలా, చంటి, గవరయ్య, మురళి, రాజు, గంగులు, త్రినాద మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గున్నారు.

## తోటపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**మండల టిడిపి కన్వీనర్ మధు**

గరుగుబిల్లి, జనవరి 17, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు, నవరస నట సార్వభౌమ,పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మండ ల తెలుగుదేశంపార్టీ అధ్యక్షు లు అక్కేన మధుసూదనరావు అన్నారు.మండల పరిధిలోని నాగూరు గ్రామంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడా రు.తోటపల్లి గ్రామంలో ఎన్ టిరామా రావు వర్ధంతి వేడుకల ను నిర్వహించేందుకు నిర్ణయిం చడం జరిగిందన్నారు. తోటపల్లి లోని ఎన్టీఆర్ విగ్రహంకు పూలమాలలువేసి నివాళు లర్పించడం జరుగు తుంద న్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరారు.

# వాసుపల్లి కాలేజీలో మద్యం పంపిణీపై చర్యలు తీసుకోవాలి

## సీతం రాజు సుధాకర్,రెబల్ వైకాపా కార్పొరేటర్లు,కార్యకర్తలు డిమాండ్

## గణేష్ కుమార్ కు చెందిన డిఫెన్స్ అకాడెమీలో కోడి,మద్యం పంపిణీ పై దుమారం



**విశాఖపట్నం, జనవరి 17 మేజర్‌న్యూస్:** విశాఖ దక్షిణ నియోజకవర్గంలోకనుమ సందర్భంగా ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్ కి చెందిన రామ బాణం కళాశాలలో మద్యం కోడి మాంసం చట్ట వ్యతిరేకంగా పంపిణీ జరిగిందని దీనిపై ఎక్సైజ్ నగర పోలీసులు చర్యలు తీసుకోవాలని వైకాపా రెబల్ మాజీ బ్రాహ్మణ కార్పొ రేషన్ చైర్మన్ సీతం రాజు సుధాకర్, రెబల్ వైకాపా కార్పొరేటర్లు,కార్య కర్తలు డిమాండ్ చేశారు. సూర్యా బాగ్ లో గల దస్పల్ల హొటల్లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వాసుపల్లి తీరుపై ధ్వజ మెత్తారు. తెలుగుదేశం నుంచి ఎన్నికై వైఎస్సార్సీపీలోకి పార్టీ ఫిరాయించిన వాసుపల్లి గణేష్ కుమార్ కి చెందిన డిఫెన్స్ అకాడమీలోనే కనుమ పండుగ సందర్భంగా ఈ మద్యం, కోళ్ల పంపిణీ జరిగిందని రామబాణం క్యాంపస్ గా వ్యవహరించే ఈ కళా శాలలో డిఫెన్స్ ఉద్యోగాలకు వెళ్లేందుకు శిక్షణ తీసుకునే విద్యార్థులు కూర్చునే తరగతి గదుల్లో 400 మద్యం బాటిళ్లు బతికి ఉన్న కోళ్ల పంపిణీ చేస్తున్న వైనానికి సంబందించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ అయ్యాయని ఆరోపించారు. విద్యాశాఖ నిబంధనలకు ఎక్సైజ్ పోలీసు నిబంధనలకు చట్ట వ్యతి రేకంగా వ్యతిరేకంగా జరిగిన ఈ వ్యవహారంలో మద్యం కోళ్ల పంపిణీ చేస్తున్న సమయంలో ఎమ్మెల్యే గణేష్ కళాశాల పై ఫ్లోర్ లో ఉన్న కార్యాలయంలోనే ఉన్నారని ఎమ్మెల్యే లెటర్ హెడ్ పై టోకెన్ నెంబర్లను ఆ టోకెన్లు ఉన్నవారికి మాత్రమే పంపిణీ జరిగిందని ఓ విద్యాసంస్థ భవనాలను ఈరకంగా వినియోగించడం ఏమిటని ప్రశ్నించారు. ఏ పార్టీకి సపోర్టు చేయ కుండా తటస్థంగా ఉన్నవారిని గుర్తించి వాసుపల్లి గణేష్ కుమార్ వారికి పండగ పేరుతో ఈ మద్యం, బతికిన కోడిని పంపిణీ చేసినట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నా రని సీతంరాజు సుధాకర్ విమ ర్శించారు. 400 మద్యం బాటిళ్లు బతికి ఉన్న కోళ్ల పంపిణీ చేస్తున్న వైనానికి సంబందించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ అయ్యాయని బాధ్యత గల ఎమ్మెల్యేగా ఇటువంటి పనులు చేయడం చట్ట పరంగా నేరమన్నారు. ప్రస్తుతం వైఎస్సార్సీపీలో ఉన్న వాసుపల్లికి దక్షిణం టికెట్ ఇవ్వద్దని పార్టీలో పలువురు వ్యతిరేకులు అధి ష్టానానికి ఇప్పటికే చెప్పారని తెలిపారు. వాసుపల్లి కి వ్యతిరేకంగా దక్షిణంలో అనేకమంది వైసీపీ కార్పొ రేటర్లు వ్యతిరేకంగా ఉన్నారని త్వర లోనే వారు వైకాపా పార్టీని వీడి బయటకు వచ్చే పరిస్థితి ఉంద న్నారు. త్వరలోనే మరో పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దక్షిణంలో వైకాపా పార్టీలో ఉన్న కార్పొరేటర్లను సీనియర్ నాయకులను కార్యకర్తలను వాసుపల్లి గణేష్ కుమార్ ఎంతో నిర్లక్ష్యం చేయడం కాకుండా వారిని అనేక రకాలుగా అవమాన పరుస్తున్నారని ఆరోపించారు.సీతంరాజు సుధాకర్ తో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, బిపిన్ జైన్, ఉరికూటి నారాయణ రావు, చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకట్రావు, సీనియర్ నాయకులు జబ్బీర్, అక్బర్, తదితరులు కూడా త్వరలో వాసుపల్లి కి వ్యతిరేకంగా పార్టీని వీడనున్నట్లు ప్రకటించారు

## ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు సామూహికంగా సమాధానం ఇచ్చిన అంగన్వాడీలు



**విశాఖపట్నం, జనవరి 17 మేజర్‌న్యూస్:** అంగన్వాడీల సమ్మె నేటికీ 37వ రోజుకి చేరుకుంది. సమ్మె జరిగిన 26 రోజుల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమ్మెను చట్ట విరుద్ధంగా ప్రకటిస్తూ, ఎస్మా చట్టా పరిధిలోకి తీసుకొచ్చి, జీవో నెంబర్ 2 ని విడుదల చేసింది.10 రోజుల్లోగా సమాధానం చెప్పకపోతే , విధుల నుండి ఎందుకు తొలగించ కూడదో చెప్పాలని, సంజాయిషీ ఇవ్వాలని 9.1.2023న నోటీసులు జారీ చేసింది . నోటీసులకు సమాధానంగా ఈరోజు మద్రిపాలెం అర్బన్ సిడిపిఓ ఆఫీస్ కి సామూహికంగా అంగన్వాడీలందరూ వెళ్లి, ప్రభుత్వం ఇచ్చిన నోటీసుకి సా మూహికంగా సమాధానం ఇచ్చాము.వేతనాలు పెంచే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేసాము. ఈరోజు నుండి రాష్ట్ర కేంద్రంలో విజయవాడలో నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. పి ఐ టి యు, ఏ ఐ టి యు సి, ఐ ఎఫ్ టి యు ల ఆధ్వర్యంలో ఈ నిరవధిక దీక్షలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి పోకుండా, ప్రజాస్వా మ్యాన్ని గౌరవించి, తక్షణమే చర్చల ప్రక్రియ ప్రారంభించి వేతనాలు పెంచాలని కోరుతున్నాము ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు పి. మణి, వై. తులసి, ఏ. నూకరత్నం, ఎం. వెంకటలక్ష్మి, ఆర్. శ్యామల, రామలక్ష్మి, సిఐటియు నాయకులు ఆర్ కె ఎస్ వి కుమార్, పి ఓ డబ్ల్యు నాయకులు ఎం లక్ష్మి, ఐ ఎఫ్ టి యు నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు నాయకత్వం వహించారు

# కేజీహెచ్ స్థాయి హాస్పిటల్ అనకాపల్లి జిల్లాలో కావాలి

## మారుమూల గ్రామాల్లో ఆరోగ్య, జీవన ప్రమాణాలు మెరుగుపడాలి

## - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి



**అనకాపల్లి రూరల్, జనవరి 17, మేజర్ న్యూస్:** విజన్ అనకాపల్లిలో భాగంగా కేజీహెచ్ స్థాయి హాస్పిటల్ అనకాపల్లి ప్రాంతానికి కూడా కావాలని ప్రముఖ సంఘ సేవకులు, బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. నేటి దిన పత్రిక సూర్యతో ఆయన బుధవారం మాట్లాడుతూ చిన్న అనారోగ్యం వచ్చి ఆసుపత్రికి వెళితే కేజీహెచ్ కి రిఫర్ చేసేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఒక వేళ సీరియస్ కండిషన్ అయితే మార్గం మధ్యలోనే కాలం చేస్తున్నారని, ఎయిమ్స్, నిమ్స్ స్థాయి హాస్పిటల్స్ అనకాపల్లి ప్రాంతానికి అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అంతే కాకుండా మెడికల్ కాలేజ్, డెంటల్, నర్సింగ్ కళాశాల వంటివి ఎర్పాటు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో నర్సీపట్నం, మాడుగుల తదితర మారుమూల ప్రాంతాలలో ఆరోగ్య స్థాయిలను పెంచాలని, అక్కడ నివసిస్తున్న ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆరోగ్య స్థాయిని, లైఫ్ స్పాన్ తప్పనిసరిగా పెంచవచ్చునని అన్నారు. జపాన్ దేశంలో ప్రజల లైఫ్ స్పాన్ 95 ఏళ్ళుగా ఉందని, దానిని మనం అధిగమించాల్సి ఉందని అందుకు మన జీవన ప్రమాణాలను మెరుగు పరచుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

# చట్ట వ్యతిరేకంగా శ్రీకృష్ణదేవరాయలు సేవలు చిరస్మరణీయం

## డాక్ యార్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**ఎన్ఏడి జంక్షన్, జనవరి 17 మేజర్‌న్యూస్:**విజయనగరం సామ్రాజ్యాన్ని అద్భుతంగా పరిపాలించిన ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు సేవలు చిరస్మరణీయమని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ కొనియాడారు. ఎన్ఏడి కాకాని నగర్ లో ఉన్న నావెల్ డాక్ యార్డ్. ఉద్యోగుల సంఘం (కే టి బి అసోసియేషన్ )భవనంలో బుధవారం కృష్ణదేవరాయల జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కృష్ణదేవరాయలు పరిపాలన సువర్ణాక్షరాలతో లిక్కించదగినది అన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించడంతోపాటు దేశ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. డాక్ యార్డ్ అసోసియేషన్ కే టి బి సంఘం గౌరవ అధ్యక్షులు, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ. కృష్ణదేవరాయలు అపర దానకర్ణుడిగా చరిత్రలో శాశ్వతంగా మిగిలి పోయారన్నారు..కృష్ణ దేవరాయలు 1516లో సింహాచలం దేవస్థానం సందర్శించి అక్కడ తన విజయాలకు గుర్తుగా విజయ స్తూపం ఏర్పాటు చేశారని. అలాగే సింహాద్రినాధుడు కి భక్తిశ్రద్ధలతో తన తల్లిదండ్రులు, భార్య పేరిట విలువైన వజ్రాభరణాలు సమర్పించారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి కూడా కృష్ణదేవరాయులు పెద్ద మొత్తంలో విలువైన కానుకలు అందజేశారు అన్నారు. కృష్ణదేవరాయలు పరిపాలన భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిపోయింది అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి వి. భాస్కర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో. తొలుత కృష్ణదేవరాయులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దాసరి తేజ.,సన్యాసి రావు, ఎల్.కృష్ణా రావుబి ఎస్ నాయుడు, శ్రీని వాసరావు, రామకృష్ణ,కంపర సత్తిబాబు,కాకాని నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు

## ప్రస్తుత సీఎం ఒక్కప్పుడు ప్రతిపక్ష నాయుకుడు

### జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కామెంట్స్:-



**విశాఖపట్నం, జనవరి 17 మేజర్‌న్యూస్:**జగన్మోహన్ రెడ్డి 11 సీబీఐ,ఈడీ కేసులో నిందితుడు..... 48000 వేల కోట్ల మోసాలకు పాల్పడ్డాడు... నేను చెప్పడం లేదు...ఈడీ వేసిన ఛార్జి షీట్ లో చెప్తున్నాయి... అంటే నిర్ధారణ జరిగిన తరువాత వేసిన ఛార్జ్ షీట్.. మరి చంద్రబాబు గారి కేస్ లో ఛార్జ్ షీట్ వెయ్యలేదు...మంత్రి అమ ర్నాథ్ కి అమాత్రం తెలియదా....ఇన్ని రోజులు ప్రెస్ మీట్లు పెట్టక ఆగిపోయిన అనకాపల్లి పిల్లి ఈవాళ్ళ ఒక్కసారిగా చంద్రబాబు మీద అరుస్తోంది....పవన్ కళ్యాణ్ ని తిట్టావు సీట్ ఇవ్వలేదు..ఇప్పుడు చంద్రబాబు ని తిట్టడం మొదలు పెట్టావు.....సీట్ రాకపోతే లోకేష్ ని , దేవాన్ష్ ని కూడా తిడతావేమో... పేరుకు పరిశ్రమల శాఖ ఐనా జగన్ అమర్ కి ఇచ్చింది పవన్ కళ్యాణ్ ను విమర్శించే శాఖ కదా ఇచ్చాడు....అది వర్క్ ఔట్ కాక ఇప్పుడు రాజకీ యంగా కార్పొరేటర్ సీట్ ఇచ్చిన చంద్రబాబు ను తిడతావు..అసలు 11 కేసులో ఏ1 ఉన్న జగన్ బయట ఉన్నాడు ముందు ఆయన బెయిల్ రద్దు చేయా లి...బెయిల్ పై ఉండి బాబాయి హత్య లో కీలక పాత్ర పోషించాడు...ముందు ఆ డిమాండ్ చేసి చంద్రబాబు కోసం మాట్లాడు అమర్.....11 కేసుల్లో నిందితుడు గా జగన కోర్ట్ కి వెళ్లడం లేదు....ఐదేళ్ల నుంచి మగ్గి పోతున్న దళితుడు కోడి కత్తి శ్రీను కేసులో సాక్షి గా కోర్ట్ కి రమ్మని డిమాండ్ చెయ్యిదళితుడు మీద ఇదేనా మీ 175 స్టార్ కి ఉన్న ప్రేమ?దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ ఉన్న పార్టీ మీది......ఇప్పుడు 125 అడుగులు అంబెడ్కర్ విగ్రహం పెడుతున్నామని గొప్ప లు చెప్తున్నారు....కనీసం ఒక దళిత బిడ్డ కోసం పది నిమషాలు కేటా యించని జగన్ మోహన్ రెడ్డి కోసం అమర్ మాట్లాడటం దారుణం....అమర్ నీ సీట్ ఎక్కడో కనుక్కో అప్పుడు మీట్లు...ప్రెస్ మీట్లు...కాటౌట్లు...పెట్టుకోవచ్చు కట్టు కోవచ్చు..గుడివాడ అమర్నాథ్ ఎక్కడ నిలబడినా జనసేన ప్రతి సైనికుడు ఓడియించడం ఖాయం..

# 2.5 కోట్లుతో కాలినడక వంతెన నిర్మాణం

## బాలల విజయం:ఏపి ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం



విశాఖపట్నం, జనవరి 17 మేజర్‌న్యూస్: మధురవాడ కూడలి జాతీయ రహదారిపై చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఎదురుగా వచ్చే రెండు నెలల్లో 2.5.కోట్లు రూపాయలు నిధులతో 50 అడుగుల పొడుగు,10 అడుగుల వెడల్పు,22 అడుగులు ఎత్తుతో కాలినడక వంతెన నిర్మాణానికి ప్రభుత్వం,మహా విశాఖ నగరపాలక సంస్థలు శ్రీకారం చుట్టడం బాలల విజయమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసిఆర్)సభ్యులు గొండు సీతారాం అన్నారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే వేలాదిమంది విద్యార్థులు జాతీయ రహదారి దాటే క్రమంలో ఎన్నో ఏళ్లుగా చిన్న స్థాయి నుండి భారీవాహనాల వల్ల నిత్య ప్రమాదాలు,జీవన్మరణ సమస్యలు ఎదుర్కొంటున్న విషయం,అలాగే ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి అత్యవసర నిర్మాణంపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి,జి.వి.ఎం.సి.కమిషనర్ సాయి శ్రీకాంత్ వర్మ,జాతీయ రహదారుల రీజినల్ అధికారులు,ఢిల్లీ లోని ఎన్.హెచ్.ఏ.ఐ. ఉన్నతాధికారులు,రాష్ట్ర ఉన్నతాధికారులకు పలుమార్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నుండి లేఖలు సమర్పించడం జరిగిందని అన్నారు. స్థానిక విద్యార్థులు,బాలలకు శత శాతం ఉపయుక్తంగా నిలవనున్న ఈ నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై పూర్తి శ్రద్ధ వహించి పనులకు శ్రీకారం చుట్టి బాలల హక్కుల పరిరక్షణకు ఇతోధిక శ్రద్ధ కనపర్చిన ఉత్తరాంధ్ర వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు,మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ ప్రియాంక,సహచర ప్రాంత అనుబంధ కార్పొరేటర్లు,స్థానిక ప్రజా ప్రతినిధులకు,సిఎస్సార్ నిధులతో నిర్మాణానికి ముందుకొచ్చిన ప్రకాష్ ఆర్ట్స్ ప్రోజెక్ట్స్ ప్రతినిధులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్టు సీతారాం తెలిపారు

## అనకాపల్లి సిఐగా బాధ్యతలు తీసుకున్న శంకర్రావు

### స్వాగతం పలికిన సిబ్బంది



**అనకాపల్లి, జనవరి 17, మేజర్ న్యూస్::** అనకాపల్లి టౌన్ స్టేషన్ సిఐ గా జి. శంకర్రావు బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ రూరల్ స్టేషన్ నుంచి ఈయన బదిలీపై వచ్చారు. ఈ స్టేషన్లో గతంలో సీఐగా విధులు నిర్వహించిన దాడి మోహన్ రావుకు శ్రీకాకుళం జిల్లా రాజాంకు బదిలీ జరిగింది. ఈ తరుణంలో అనకాపల్లి టౌన్ సిఐగా బాధ్యతలు తీసుకున్న శంకర్రావు మీడియాతో మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు, నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. నేరాల నివారణకు సిబ్బందితో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

## చెంచుల కాలనీ అగ్ని బాధితులను ఆదుకున్న కోలగట్ల శ్రావణి



**విజయనగరం టౌన్, జనవరి 17, మేజర్‌న్యూస్:** అయ్యన్నపేటలోని చెంచుల కాలనీలో సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అండగా నిలిచారు. ఈరోజు ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్న ఆమె అగ్ని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దు భరోసా ఇచ్చారు. బాధితులకు అన్ని విధాలా ఆదుకుంటామని ధైర్యాన్ని ఇచ్చారు. తక్షణ సహాయం కింద బియ్యాన్ని, బట్టలను, కొంత నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెంచుల కాలనీలో ఆరు ఇల్లు దగ్ధం కావడం విచారకరమని అన్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులు నిశ్చేష్టులవుతారని, ఆ సమయంలో వారికి అండగా నిలిచి ధైర్యాన్ని ఇవ్వాలన్నదే తమ అభిమతమని అన్నారు. బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడమే కాకుండా ఇల్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ప్రజా ప్రతినిధులుగా తమ విధని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వైసిపి ఇన్చార్జ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలైనా ప్రారంభం

## నోచుకోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల వసతి గృహం

## ఈ భవనాన్ని మరిచిన అధికారులు

## పాలకుల నిర్లక్ష్యంతో లక్ష్యం నెరవేరని వసతిగృహం

## ఈ భవనం ముఖం చూడని ఎమ్మెల్యే అవంతి



**పద్మనాభం,జనవరి17,మేజర్‌న్యూస్:** మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో ఎన్ టి ఆర్.కాలనీ వద్ద గత ప్రభుత్వం కోట్లాది రూపాయలతో నిర్మించిన రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల వసతి గృహం ఐదు సంవత్సరాల పూర్తయినా అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రారంభం నోచుకోలేదు. దీంతో ఈ భవనం నిరుపయోగంగా పడిఉంది. దీనిని పట్టించుకొనే నాదులే కరవయ్యారని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అయితే రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల వసతి గృహం నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో అర్.ఎం.ఎస్.ఎ.నిధులు సుమారు రెండు కోట్ల ఐదు లక్షల నలబై నాలుగు వేల రూపాయలతో అప్పటి మంత్రి గంటా శ్రీనివాసరావు 2019వ సంవత్సరం ఫిబ్రవరిలో శంఖుస్థాపన చేసారు. అయితే ఆమరుసటి సంవత్సరమే ఈ భవన నిర్మాణం పూర్తియంది. అప్పటి నుండి నేటి వరకు ఈ భవనంను పట్టించుకోలేదు.అసలు ఈ భవనం ఇక్కడ ఉన్నట్లు అధికారులు మర్చిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ భవనం లక్ష్యం నెరవేరలేదు. ఐదు సంవత్సరాలు పూర్తి అయినా ఈ భవనం ఎందుకు ప్రారంభం నోచుకోలేదని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనం గరించి అధికారులు స్థానిక ఎమ్మెల్యే అవంతి దృష్టికి తీసుకెల్లారా లేదా అని ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం నిర్మించిన భవనం ఊసు తమకెందుకులే అని అవంతి వ్యవహరిస్తున్నట్లు సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.అయితే ఏదేమైనప్పటికీ ఈ భవనంను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు

# జనసేనలో చేరికలు



**ఆనందపురం జనవరి 17 మేజర్ న్యూస్ :** మండలంలో కణమా గ్రామపంచాయతీ నుండి బుధవారం జనసేన రూరల్ పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి ఆధ్వర్యంలో సుమారు 30 మంది జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల చేతుల మీదుగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ జనసేన పార్టీలోకి బలంగా ముందుకు వెళ్లడానికి ఇది శుభ పరిణామం అని రాబోయే రోజుల్లో 2024 లో భీమిలిలో జనసేన జెండాను ఎగరవేస్తున్నామని ప్రతి ఒక్కరు జనసైనికుల కష్టపడి ఈ 90 రోజులు పనిచేయాలని తెలిపారు అలాగే త్వరలో పోలింగ్ బూత్ కమిటీలు ఏర్పాటు చేయుచున్న నేపథ్యంలో నాలుగు రోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూరల్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కార్యదర్శి మజ్జి శ్రీను, వార్డు అధ్యక్షులు శ్రీనుబాబు, మండల పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, ఉపాధ్యక్షులు శివకృష్ణ,బాలు, సెక్రటరీలు సన్యాసిరావు, గోవింద్, బంగారు నాయుడు, నాయకులు గని శెట్టి లోకేష్, వార్డ్ మెంబర్ అప్పలసూరి , తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం ప్రాణ దానంతో సమానం

### - జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి





అనకాపల్లి, జనవరి 17, మేజర్ న్యూస్: రక్తదానం చేయడం ఒకరికి ప్రాణదానంతో సమానమని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. బుధవారం సామాజిక సమతా సంకల్పం మహో త్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని రక్త దానం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసినట్లయితే మన శరీరంలో రక్తం తగ్గకపోగా కొత్త రక్తం చేకూరుతుం దన్నారు. ఆరోగ్యవంతులైన వారందరూ రక్తదానం తప్పక చేయాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ.హేమంత్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీనివాస్ రావు, డి ఆర్ డి ఏ పి.డి. శచీదేవి, ఏపిడి డైజీ సాంఘిక సంక్షేమ శాఖ ఏడి అజయ్ బాబు, డివిఎంసి మెంబర్ బి.అప్పారావు పాల్గొన్నారు.

## ఈ నెల 22న ప్రత్యేక్ష ప్రసారం ప్రారంభం

**విజయనగరం టౌన్, జనవరి 17, మేజర్‌న్యూస్:**అయోధ్యలో రామ మందిర ప్రారంభ మహోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శించే ప్రత్యేక కార్యక్రమాన్ని ఈనెల 22వ తేదీన ఉదయం 9 గంటల నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, వైసిపి యువజన నాయకులు ఈశ్వర్ కౌశిక్ అన్నారు.బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవంతో పాటు శ్రీరామచంద్ర ప్రభువు యొక్క విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో, ఆ అద్భుత ఘట్టాన్ని ప్రతి ఒక్కరికి మరింత భక్తి భావంతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గురజాడ కళాభారతిలో ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రామనామ సంకీర్తనలతో పాటు రామనామం హోరెత్తించే విధంగా ప్రాంగణమంతా పెద్దపెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అయోధ్యలో జరిగే అద్భుత ఘట్టాన్ని ప్రత్యేక్ష ప్రసారం ద్వారా వీక్షించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే ప్రసాద వితరణ కార్యక్రమాలను కూడా చేపడుతున్నామన్నారు. కావున రామ భక్తులు, ప్రజలు, పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బొట్టా దీపక్, అభిషేక్, గుణశేఖర్, ఎం ఎల్ ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22వ తేదీన ఓటర్ల తుది జాబితా

## - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, జనవరి 17, మేజర్‌న్యూస్:** ఈనెల 22వ తేదీన జిల్లా ఓటర్ల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించడం జరిగిందని, 26 కేంద్రాలలో వికలాంగులకు సంబంధించి ర్యాంపులను నిర్మించవలసి ఉన్నదని, త్వరలోనే వాటిని పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఓటర్ల అవగాహన సదస్సులు 914 ప్రదేశాలలో నిర్వహించాల్సి ఉండగా ఇప్పటివరకు 459 ప్రాంతాలలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే తమకు తెలియజేయాలన్నారు. వాటిని గూర్చి వివరించి, అవసరమైతే తగిన విధంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈనెల 25వ తేదీన నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవంలో అన్ని రాజకీయ పార్టీల వారు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి. శ్రీనివాసరావు (టిడిపి), ఐ ఆర్ గంగాధర్ రావు (వైసిపి), కె.హరినాథ్ బాబు (ఆప్ ఆద్మీ), ఎస్.వి.వి. రామచంద్రరావు (బీఎస్పీ), పి నాగేశ్వరరావు (బిజెపి), ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్.ఏ. తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## తోటగరువులో ముగిసిన టోర్నమెంట్

### విజేతలకు బహుమతులు అందజేత




ఆరిలోవ, జనవరి 17, మేజర్ న్యూస్ :జీవీఎంసీ 12వ వార్డు, తోట గరు వులో సంక్రాంతి సందర్భంగా ఎస్ ఎం కె సి సి టి పి ఎల్ 2024 టోర్న మెంట్ బుధవారంతో ముగిసింది . సెమీఫైనల్ మ్యాచ్ లో కె. ఈ టైటన్స్ రాంబాబు సేవాగ్ లైన్ మధ్య జరగగా కె. ఈ టైటన్స్ విజయం సాధించగా ఫైనల్ శ్రీ వాసు లైన్స్ తో తలపడగా శ్రీ వాసు లైన్స్ విజయం సాధించింది. విజేత జట్టుకు 25 వేల నగదు బహుమతి, విజేత ట్రోఫీ రన్నరప్ కు 15 వేల నగదు బహుమతి, 3వ, 4వ, 5వ స్థానాలకు ట్రోఫీలు స్థానిక సంఘ నాయకులు ఒమ్మి అప్పలరాజు, మొల్లి జగ్గారావు, గ్రామ సేవా సంఘం సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. టీమ్స్ : రాంబాబు సేవాగ్ లైన్స్ శ్రీ వాసు లైన్స్ ,శ్రీ కృష్ణ ఆంజనేయ, టైటన్స్, క్రియేటర్స్ ఎస్ ఎం కె సి సి టీమ్స్ : మొల్లి రాంబాబు,ఒమ్మి రమేష్,మొల్లి చిన్న,ఒమ్మి రమేష్,మొల్లి హేమంత్,ఒమ్మి అనిల్ పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం కోసం ఇబ్బందులు



గొలుగొండ, జనవరి 17, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామంలో ఎస్సీ, బిసి కాలనీ ప్రజలకు ప్రతి నెల అందించాల్సిన రేషన్ బియ్యాన్ని డీలర్లు, ఎండియులు కలిసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కూలి పనులు మానుకొని బియ్యం కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. వాహనాల ద్వారా బియ్యం పంపిణీ తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు బియ్యం తప్ప మిగతా నిత్యవసర వస్తువులు ఏమీ మాకు ఇవ్వటం లేదని పండగ సమయంలో కూడా మమ్మల్ని అర్థాకులకు గురిచేసి సంచులు పట్టుకుని రోడ్లపై వేచి చూసే పరిస్థితి దాపురించిందని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. 17వ తారీకు వచ్చినా గాని ఇంకా 120 మందికి రేషన్ బియ్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అధికారులు తక్షణమే స్పందించి రేషన్ బియ్యం పంపిణీ చేసి ప్రతినెలా సక్రమంగా అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ నాగజ్యోతికి సన్మానం



రావికమతం, జనవరి 17, మేజర్‌న్యూస్: మండల కొత్తకోట గ్రామానికి చెందిన ఉపాధ్యాయిని నాగజ్యోతి ఆమె కుమార్తె సాహితీ నీ అనకాపల్లికి చెందిన పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి సంక్రాంతి ఉత్సవంలో భాగంగా ఘనంగా సన్మానించారు. అనకాపల్లి పొట్టి శ్రీరాములు భవనం లో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశ విదేశాలలో పవర్ లిఫ్ట్ పోటీల లో పాల్గొని అవార్డులు సొంతం చేసుకున్న నాగజ్యోతిని సాహస బాలిక ను ప్రధానమంత్రి చేతుల మీదుగా తీసుకున్న కలగర్ల సాహితిని ఘనంగా సన్మానించారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సంతబొమ్మాళి, జనవరి 17, మేజర్‌న్యూస్: మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003వ సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే ఇదే బ్యాచ్ లోచదివి అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఉద్యోగాలు రీత్యా వేరు వేరు ప్రదేశాలలో ఉంటున్న ఈ బ్యాచ్ మీట్స్ అంతా సంక్రాతి కి స్వంత ఊరు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంబరానికి ఆనాటి ఉపాధ్యాయులు ను ఘనంగా సన్మానించారు. అప్పటి ఉపాధ్యాయులు విద్యార్థుల ఆహ్వానం మేరకు హాజరై పూర్వ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు అందర్నీ గుర్తుపెట్టుకొని, ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఎం ఈ ఓ జలుమూరు చిన్నవాడు, రవి, శ్రీనివాస్, నడుపూరి చిన్నబాబు, పి మోహనరావు, ధర్మారావు, సాంబ మూర్తి, వరలక్ష్మి, ఈశ్వరావు అప్పటి విద్యా కమిటీ చైర్మన్ కొండాల సోమేశ్వరావుఈ అపూర్వ కలియక లో తంగి భాస్కరరావు, పంగ రమేష్, బొమ్మాళి ప్రసాద్, అల్లు సోమేశ్వరావు తో పాటు సుమారుగా 70 మంది విద్యార్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వేతనాలు పెంచితేనే విధుల్లోకీ చేరుతాం

## అంగన్వాడి కార్యకర్తల అల్టిమేటం



రావికమతం, జనవరి 17, మేజర్‌న్యూస్: వేతనాలు పెంచితేనే విధుల్లోకి చేరుతామని అంగన్వాడీ కార్యకర్తలు స్పష్టం చేశారు. సమ్మె విరమించి విధుల్లోకి చేరాలని రావికమతం ఐసిడిఎస్ కార్యాలయం నుంచి రావికమతం ప్రాజెక్టు పరిధి లోని అంగన్వాడీ కార్యకర్తలకు షోకేస్ నోటీసులు జారీ చేశారు.బుధవారం అంగన్వాడి కార్యకర్తలు లిఖితపూర్వకంగా షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదల. ఇతర కుటుంబ ఖర్చులు భారీగా పెరిగినందున వేతనాలు పెంచితేనే విధుల్లోకి చేరుతామని లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఎస్మా చట్టం ప్రయోగించిన షోకాజ్ నోటీసులు జారీ చేసిన సమ్మె నుంచి వెనక్కు తగ్గేది లేదని హెచ్చరించారు.

# భోగాపురంలో ఘనంగా సీతారామాంజనేయ తీర్థ మహోత్సవం

## - సాంప్రదాయ బద్ధంగా సాంస్కృతి కార్యక్రమాలు



చోడవరం, జనవరి 17, మేజర్‌న్యూస్: మండలంలోని భోగాపురం గ్రామం లో సీతారామాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉత్సవం సందర్భంగా తెల్లవారుజాము నుండి స్థానిక రామాలయం, ఆంజనేయ స్వామి వారి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సాంప్రదాయక సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. తాటి పెద్ది తో గరిడీ సేవ, మహిళల కోలాటం, పురుషుల చిటికెల భజన నిర్వహించా రు. అనంతరం జిల్లాస్థాయి ఎడ్ల బండి పరుగు పందాలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

# అనకాపల్లి డిఆర్‌డిఎలో తవ్వే కొద్ది అక్రమాలు

## - సిబిఐ విచారణ జరిపించాలి



గొలుగొండ, జనవరి 17, మేజర్‌న్యూస్:అనకాపల్లి డిఆర్‌డిఎలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగు చూస్తున్నాయని ఇప్పుడు మరలా కశింకోట లో కోట్ల రూపాయ లు నకిలీ ఎస్‌హెచ్ జిల్లో అక్రమాలు జరిగి పక్కదారి పట్టాయని, తక్షణమే విచారణ జరిపి అసలైన సూత్రదారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ప్రజాసంకల్ప వేదిక(ఆర్‌టిఐ) జిల్లా అధ్యక్షులు ముప్పిన వెంకటరమణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటికే అనకాపల్లి డిఆర్‌డిఎ పరిధిలో నకిలీ ఎస్‌హెచ్‌జిమహోలు పెట్టి బ్యాంకు వారితో లాలూచి పడి 8 కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విచారణ జరిపి అక్రమాలు నిర్ధారించి ఏపిఎంతో పాటు ముగ్గురు సిసిలను సస్పెండ్ చేశారన్నారు. మరలా ఇప్పుడు కొత్తగా కశింకోటలో డిసిసిబి, ఎస్‌బిఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపిజివిబిలలో కూడా నకిలీ ఎస్‌హెచ్‌జిలు పెట్టి కోట్ల రూపాయలు కాజేసిననట్లుగా ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయన్నారు. కావున ఈ బ్యాంకుల ద్వారా జరిగిన రుణాలపై విచారణ జరిపిస్తే మరెన్నో వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. అనకాపల్లి కేంద్రంగా నకిలీ గ్రూపులు పెట్టి కోట్ల రూపాయలు అక్రమాలు వెలుగు చూశాయన్నారు. సిబిఐ విచారణ జరిపిస్తే వీటి వెనుక ఉన్న అసలైన సూత్రదారులు వెలుగులోకి వస్తారని, కావున తక్షణమే సిబిఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

# ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు చికిత్స పొందుతు మృతి



రావికమతం, జనవరి 17, మేజర్ న్యూస్: మద్యం సేవించవద్దని తండ్రి మందలించినందుకు ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందడని రావికమతం ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. మండ'లంలో దాస రయ్యపాలెం గ్రామానికి చెందిన గండికోట నూకు నాయుడు 22 నిత్యం మద్యం త్రాగుతుండడంతో తండ్రి మందలించాడని మనస్థాపానికి గురై ఈనెల 16 న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే నన్నా రు. అపస్మారక స్థితిలో ఉన్న యువకుడు కేజీహెచ్ లో చికిత్స పొందుతూ బుధవారం మరణించారని తెలిపారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక

# శిక్షణ లో అధికారులు డుమ్మా

సంతబొమ్మాళి, జనవరి 17, మేజర్‌న్యూస్: సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం లో గ్రామ పంచాయతీ ల అభివృద్ధి ప్రణాళిక పై బుధవారం జరిగిన శిక్షణా తరగతులు సమావేశంలో మండల స్థాయి అధికారులు గైర్హాజరయ్యారు. రోజుకు రెండు విడతలు గా గ్రామ పంచాయతీ ల అభివృద్ధి పై ఎంపీడీఓ ఉమ సుందరి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు శిక్షణా తరగతులు జరగనున్నాయి. మొదటి రోజు ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా తరగతులకు పంచాయతీ సర్పంచ్ లు ఎంపీటీసీ సభ్యులు సచివాలయం సిబ్బంది, అన్ని శాఖలకు సంబందించిన సిబ్బంది హాజరు కాగా మండల స్థాయి అధికారులు ఎవరు హాజరు కాలేదు.ఈ శిక్షణ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ ప్రతినిధి లు నక్క భీమరావు, పొందల రామకృష్ణ, ఎంపీడీఓ ఉమసుందరి, పంచాయతీ విస్తరణాధికారి గోపాలరావు, పలువురు సర్పంచ్ లు ఎంపీటీసీ లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాకవరపాలెంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మాకవరపాలెం, జనవరి 17, మేజర్‌న్యూస్: పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం సందడిగా జరిగింఇ. మాకవరపాలెం ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రాచపల్లి జంక్షన్‌లోని కామేశ్వరమ్మ ఆలయం వద్ద సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి వారంతా ఆనందంగా గడిపారు. చదువుకున్న సమయంలోని గురుతులను నెమరువేసుకున్నారు. ఈ సమ్మేళనంలో 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గన్నారు.

# గూగుల్ సపోర్ట్ తో టాలెంట్‌స్ప్రింట్ 'మహిళా ఇంజనీర్స్' ప్రోగ్రామ్ ప్రారంభం



TalentSprint announces the launch of the 6th cohort of its Women Engineers Program, supported by Google

విశాఖపట్నం, జనవరి 17, మేజర్‌న్యూస్: గ్లోబల్ ఎడ్‌టెక్ కంపెనీ, ట్రాన్స్‌ఫర్మేషనల్ డీప్‌టెక్ ప్రోగ్రామ్‌లను అందించడంలో మార్కెట్ లీడర్ టాలెంట్ స్ప్రింట్ నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తూ టాలెంట్‌స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ (డబ్ల్యుఈ) ప్రోగ్రామ్‌లోని ఆరో ఎడిషన్ ను ప్రారంభించింది. గూగుల్ సపోర్ట్ తో దేశవ్యాప్తంగా వివిధ సామాజిక, ఆర్థిక నేపథ్యాలు గల మొదటి సంవత్సరం చదువుతున్న మహిళా ఇంజనీరింగ్ విద్యార్థులకు 200 సీట్లను అందిస్తోంది. ఈ ప్రోగ్రామ్ లో చేరే విద్యార్థులకు వంద శాతం స్కాలర్‌షిప్ కలదు. అదనంగా నగదు స్కాలర్‌షిప్ సదుపాయం కూడా ఉంది. ఈ ప్రోగ్రామ్ కింద ఇంజనీరింగ్ చేస్తున్న వారికి లింగ భేదం లేకుండా ప్రోత్సహిస్తోంది. ఈ ఆర్థిక సహాయం ఔత్సాహిక, అర్హులైన మహిళా ఇంజనీర్లకు విద్యా, వృత్తిపరమైన లక్ష్యాల ను సాధించడానికి ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్ కి ఎంపికైన విద్యా ర్థులు గూగుల్ ఇంజనీర్లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లు, నెట్‌వర్కింగ్ ఈవెంట్‌లకు యాక్సెస్ పొందుతారు. మహిళా ఇంజనీర్లు తమ భవిష్యత్ సాంకేతిక ఉపాధి రంగాలకు బలమైన పునాదిని మరిన్ని వివరాల కోసం 9963980259/ 9959154371 ఫోన్ నెంబర్లో సంప్రదించాలని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

# బాబ్జి కుటుంబానికి అందరూ కలిసి ఆర్థిక సహాయం



నాతవరం, జనవరి 17, మేజర్‌న్యూస్: ఆల్ ఆంధ్ర మ్యాజిక్ ఫ్రెండ్స్ గ్రూప్ ద్వారా విశాఖ జిల్లా అచ్యుతాపురం డ్రైవర్ సభ్యుడు అయినటువంటి బాబ్జి గత ఆదివారం నాడు అకాల మరణం చెందియున్నారు. ఆల్ ఆంధ్ర మ్యాజిక్ ఫ్రెండ్స్ గ్రూప్ తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తూ. బాబ్జి కుటుంబానికి అందరూ కలిసి ఆర్థిక సహాయం గా ఆల్ ఆంధ్ర మ్యాజిక్ ఫ్రెండ్స్ గ్రూప్ తరఫున అందరి వద్ద నుండి సేకరించిన 60,011/- రూపాయలను. గ్రూపు అడ్మిన్స్ అయినటువంటి కొయ్యల గూడెం సత్యనారాయణ, ముమ్మిడివరం త్రిమూర్తులు, అన్నవరం కొండబాబు, నర్సీపట్నం దేవరపు అశోక్, అనకాపల్లి ప్రసాద్, అచ్యుతా పురం శీను, అచ్చుతా పురం స్టాండ్ ప్రెసిడెంట్ వర బాబు మరియు స్టాండ్ సభ్యు లుపాత గాజువాక ప్రసాద్ ఆధ్వర్యంలో సేకరించిన ఆర్థిక సహాయాన్ని మొత్తంబాబ్జి కుటుంబానికి అందజేయడం జరిగినది.

# మాడుగులలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

వి మాడుగుల, జనవరి 17, మేజర్‌న్యూస్: మాడుగులలో సంక్రాంతి సందర్భంగా భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మోదకొండమ్మ శతకం పట్టు వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భోగి పండుగ నాడు గాలిపటాల పోటీలు, మాడుగుల మాజీ సర్పంచ్ మండల జయ శ్యామలరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మాడుగులలో కరోనా సమయంలో అనేక రకాలుగా సేవలు అందించిన పది మంది ఆశా కార్యకర్తలకు ఘనంగా పసుపు కుంకుమ చీర జాకెట్టు అందించి సత్కరించారు. అనంతరం మండల స్థాయిలో షటిల్ టోర్నమెంట్లో పొంగలిపాక. మాడుగుల టీములు మొదటి రెండు మూడు బహుమతులు సాధించడంతో వారికి బహుమతులు అందించారు. సందర్భంగా చిన్నారులచే సంప్రదాయ దుస్తుల ప్రదర్శన తో పాటు పాటల పోటీలు పద్యాలు చిన్నారుల నృత్యాలు నీతి వాక్యాలు లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు తెలుగు సంక్రాంతి విశేషాలు గురించి మాట్లాడడంతో మాడుగుల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాలను జయప్రదం చేశారు. అనంతరం కనుమ పండుగ నాడు మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలకు ముందుగా మాడుగుల సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, మండల సతీష్, తవ్వా సన్యాసయ్య శెట్టి, కోడూరు కొండలరావు మాస్టారు, మొవ్వ బుచ్చయ్య చౌదరి, భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాలలో శ్రీ శివయ్య స్కూల్, వీనస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్, శ్రీవిజ్ఞాన్ స్కూల్, ఆర్.సి.యం పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థులు ప్రదర్శించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఉపాధ్యాయులు బొమ్మిశెట్టి సూరిబాబు. వరలక్ష్మి కుమార్తెలు భవ్య. భావన. వీరిద్దరి దేశభక్తి గేయాలు ఆలపించారు. ఉషా టీచర్ మనుమరాలు కె.నిత్య, బండా



సత్యారావు మనుమరాలు జ్యోత్స్న భవదారిణి చేసిన కూచిపూడి భరతనాట్యం నృత్యాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో వినస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు కృష్ణం వందే జగద్గురు దశావతారాలు పాటకు విద్యార్థులు రకరకాల వేషాలు ధరించడంతో అందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అలాగే శివయ్య స్కూల్, శ్రీవిజ్ఞాన్ స్కూల్, ఆర్.సి.యం పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రకరకాల సంక్రాంతి పాటలతో నృత్యాలు చేస్తూ సంక్రాంతి కళ తీసుకువచ్చారు. వీరందరికీ భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాలువాలు కప్పి అమ్మవారి మెమొంటో అందించి ఘనంగా సత్కరించారు. గత పది సంవత్సరాలుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని భారత నిర్మాణ సేవ టెస్ట్ సభ్యులు తెలిపారు.

# సంతకాలు సేకరణ చేస్తున్న బాడంగి అంగన్వాడి కార్మికులు

బాడంగి, జనవరి 17, మేజర్‌న్యూస్: స్థానిక మెయిన్ రోడ్డుపైబాడంగి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో గల బాడంగి తెర్లాం మండలాల అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ అంతా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మె 37వ రోజు కూడా కొనసాగించారు బుధవారం ఈ సమ్మె శిబిరంలో అంగన్వాడి కార్మికులంతా చాలీచాలని జీతాలతో బ్రతుకు బండిని నడపలేమని ప్రభుత్వం జీతాలు పెంచలేదని కోరుతూ రాష్ట్ర అంగన్వాడీ యూనియన్ మరియు సిఐటియు కోటి సంతకాల సేకరణ ఆదేశాల మేరకు బాడంగి మండలంలోని సిఐటియు నాయకులు బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ రమణమ్మ మరియు ఇత ర అంగన్వాడి కార్మికులుతదితరులు కలిసి అంగన్వాడీ కార్మికులు న్యాయమైన సమస్యలు కనీస వేతనం 26 వేల రూపాయిలుకు పెంచాలని జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని గ్రాడ్యుటి కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింపజేయాలని తదితర అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లన్నీ ప్రభుత్వం పరిష్కారం చేసేందుకు మీరంతా సమ్మతమే అని అంగన్వాడీ కార్మికులకు మద్దతు తెలుపండి అని కోరుతూ సంతకాల సేకరణ పెద్దయెత్తున చేపట్టారు ముందుగాసంతకాలసేకరణ బాడంగి గ్రామానికి చెందిన



స్పెషల్ జ్యుడిషియల్ మజిస్ట్రేట్ గుణుపూరు స్వామి నాయుడు గ్రామ సర్పంచ కండి రమేష్ తదితరులతో సంతకాల సేకరణ మొదలుపెట్టారు రాష్ట్రం మొత్తం మీద కోటి సంతకాల సేకరణ చేసి వాటిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పంపడం జరుగుతుందని తద్వారా తమ న్యాయమైన సమస్యలను అప్పటికైనా ఆయన కనికరించి పరిష్కారం చేస్తారేమో అని ఆశతో ఈ సంతకాల సేకరణ చేపట్టినట్లు వారు తెలిపారు.

## పిసిసి అధ్యక్షురాలుగా షర్మిల

# నియామకం పట్ల హర్షం



వి మాడుగుల, జనవరి 17, మేజర్‌న్యూస్: దేశ అత్యున్నతమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా గిడుగు రుద్ర రాజు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వైయస్.షర్మిల నియమించడంతో కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం వచ్చిందని మాడుగుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పడాల కొండలరావు తెలిపారు. బుధవారం బాణసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుతున్నారని రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ఆయనన్నారు. షర్మిల రాకతో పార్టీలో నూతన ఉత్సాహం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడ బండిరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మైలపల్లి యేసురాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మైచర్ల జగ్గారావు, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు ఆర్లి ధనుంజయ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



అరకులోయ, జనవరి17, మజర న్యూస: సిపిఎం అరకులోయ మండల కమిటి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎముకలు కొరికే చలి పులిని తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద గిరిజనులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో.సురేంద్ర దుప్పట్లు అందజేశారు. చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలోకి వచ్చే దుమ్మగుడ కాలనీ వాసులైన 40 మంది పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిరుపేద గిరిజనులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఈ సందర్భంగా కిల్లో. సురేంద్ర తెలిపారు. ఈ ప్రాంతంలో విపరీతంగా వీస్తున్న చలిగాలుల బారిన పడి నానా అవస్థలు పడుతున్నగిరిజన వృద్ధులు, పిల్లలను దృష్టిలో పెట్టుకొని దాతలు ముందుకు వచ్చి దుప్పట్లు, రగ్గులు, ఉన్ని దుస్తులు సరఫరా చేస్తే వాటిని గిరిజనులకు పంపిణీ చేసి చలి భారీ నుంచి రక్షణ పొందేలా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ జె. భగత్రామ్, సిపిఎం, ఆదివాసీ గిరిజన సంఘం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# "రా..కదలిరా"ను విజయవంతం చేయండి

అరకులోయ, జనవరి 17, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రా.. కదలిరా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్చార్జీలు సివేరి. దొన్నుదొర,కిడారి.శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. అరకులోయ మండల కేంద్రంలోని అక్షయ్ ఇన్ ప్రైవేటు అతిథి గృహంలో మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గాల ఇన్చార్జీలు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్సీ దువ్వారపు.రామారావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఇంచార్జీలు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం అరకులోయకు6 కిలోమీటర్ల దూరంలో ఉన్న జైపూర్ కూడలి వద్ద ఈనెల 20వ తేదీ శనివారం తెలుగుదేశం పార్టీ రా.. కదలిరా పేరుతో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్న బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సభకు ప్రజలు హాజరయ్యేలా సమాయత్తం చేయాలని, దీనికి కీలకపాత్ర కార్యకర్తలే పోషించాలన్నారు. రా.. కదలిరా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాటులు చురుగ్గా జరుగుతున్నాయని వారు చెప్పారు. సుమారు 50 వేల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని అంచనా వేశామని, దీనికి తగ్గట్టుగా సభా వేదిక, సభా ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నట్టు వారు తెలిపారు. రా కదలిరా కార్యక్రమంపై పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నట్టు సివేరి. దొన్నుదొర, కిడారి.శ్రావణ్ కుమార్ చెప్పారు. ఈ ప్రత్యేక సమావేశంలో



పాడేరు, రంపచోడవరం నియోజకవర్గ ఇన్చార్జీలు, మాజీ ఎమ్మెల్యేలు గిడ్డి. ఈశ్వరి, వంతాల.రాజేశ్వరి, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి. రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి.జగదీష్, పార్వతీపురం, చోడవరం ఇన్చార్జీలు విజయచంద్ర, బత్తుల.తాతయ్య బాబు, మాజీ మంత్రి మత్స్యరాస. మణికుమారి, టిడిపి కార్యదర్శిలు బొర్రా.నాగరాజు, ఎం.వి.ఆర్ ప్రసాద్, వీరేష్ చంద్ర దేవ్, గంటా.నూకరాజు, పాడేరు పరిశీలకులు రాజమండ్రి నారాయణరావు, ఎర్ర వేణుగోపాల్ నాయుడు, టిడిపి నాయకులు పెట్టెలి. దాసుబాబు,శెట్టి. బాబురావు, పొద్దు.అమ్మన్న, సాయిరాం, రమేష్, శ్యామ్, పాడి చందు, నాగరాజు,బుర్జ లక్ష్మి, బొరిబొరి. లక్ష్మి, నీరజ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎటో వెళ్లిపోయింది మనసు సీరియల్స్ సందడి

## ముద్దుర్తి గ్రామం సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద

చోడవరం, జనవరి 17, మేజర్‌న్యూస్: మండలంలోని ముద్దుర్తి గ్రామం సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద ఎటో వెళ్లిపోయింది మనసు సీరియల్ సందడి బుధవారం నెలకొంది. సీరియల్ ముగింపు సందర్భంగా యూనిట్ సభ్యులంతా వచ్చి సంగమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర పాల్గొని కే కు కటింగ్ చేసి సభ్యులను అభినందిస్తూ శుభకాంక్షలు తెలిపారు. జనవరి 22 నుండి స్టార్ మా టీవీ ఛానల్ లో సాయంత్రం 6 గంటలకు వస్తుందని, ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరో సీత కాంతు, నిర్మాత నారాయణస్వామి, దర్శకుడు పోలకంత సురేష్, హీ





రోయిన్ రక్ష, దాడి జగన్ సీరియల్ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.